# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 12-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:117 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### పెళ్లి చేస్తామని హామీ ఇచ్చినా..

తల్లిదండ్రులు పెళ్లి చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఓ ప్రేమ జంట కాల్వలోకి దూకి ఆత్మహత్య చేసుకుంది. కర్ణాటకలోని కొప్పల్ జిల్లాలో జరిగిందీ ఘటన. పోలీసుల కథనం ప్రకారం.. హొసలింగాపూర్ గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ (18), సానపుర గ్రామానికి చెందిన అంజలి (18) ఏడాది కాలంగా ప్రేమించుకుంటున్నారు.

### ఏపీ లిక్కర్ స్కామ్ కేసు

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపుతున్న ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఎక్సైజ్ శాఖలో కీలక స్థానంలో పనిచేసిన రిటైర్డ్ అధికారి డాక్టర్ రజత్ భార్గవకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు జారీ చేసిన విషయం విదితమే. శుక్రవారం విజయవాడలోని సిట్ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని ఆ నోటీసుల్లో సిట్ స్పష్టం చేసింది.

## రోహిత్ వేముల చట్టాన్ని తీసుకోస్తాం

### - డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క

- రోహిత్ వేముల మరణానికి కారణమైన రామచందర్ రావుకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఎలా ఇస్తారు?
- రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తమ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్న భట్టి
- రోహిత్ కుటుంబాన్ని కేసీఆర్ పరామర్శించలేదని విమర్శ



02

హైదరాబాద్,జూలై11,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పీహెచ్డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని ఆయన ప్రశ్నించారు. రోహిత్ మరణానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోకుండా... పదవులు ఇస్తున్న బీజేపీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తమ ప్రభుత్వం విచారణ జరుపుతోందని భట్టివిక్రమార్క తెలిపారు. న్యాయశాఖ దీనిపై పని చేస్తోందని చెప్పారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకొస్తామని వెల్లడించారు. రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, రామచందర్ రావుకు రాష్ట్ర అధ్యక్ష పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్ కు ఢిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పదవి ఇచ్చారని మండిపడ్డారు.

## టీటీడీలో ఇతర మతస్తులను ఉద్యోగాల నుంచి వెంటనే తొలగించాలి


### - తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బండి సంజయ్

### - టీటీడీలో వెయ్యి మందికి పైగా అన్యమతస్తులకు ఉద్యోగాలు ఎలా ఇచ్చారని ప్రశ్న

తిరుమల జూలై11,(నిజం చెపుతాం) టీటీడీలో అన్యమతాలకు చెందిన ఉద్యోగులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో వెయ్యి మందికి పైగా అన్యమతస్తులకు ఉద్యోగాలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆ ఆనవాయతీని ఎందుకు కొనసాగిస్తున్నారని అన్నారు. అన్యమతస్తులను వెంటనే ఉద్యోగాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆయన తిరుమల వచ్చారు. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.కరీంనగర్ లో ఇప్పటికే భూమిపూజ చేసిన స్థలంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని వెంటనే నిర్మించాలని బండి సంజయ్ కోరారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని, ప్రశాంత వాతావరణంలో జీవించాలని ఆకాంక్షించారు. సనాతనధర్మ పరిరక్షణ కోసం అందరూ కలసికట్టుగా ఉండాలని చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో ధూపదీప నైవేద్యాలకు నోచుకోలేని పురాతన ఆలయాలను గుర్తించి, టీటీడీ నిధులను కేటాయించి వాటిని అభివృద్ధి చేయాలని కోరుతున్నానని అన్నారు. కొండగట్టు అంజన్న, ఇల్లందకుంట రామాలయం ఆలయాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు.



## అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తాం



02

- ఈ నెల 14 వ తేదీన తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంగా రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం
- రాష్ట్రవ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని పంపిణీ
- కొత్త రేషన్ కార్డుల పంపిణీ ద్వారా 11.30 లక్షల మంది నిరుపేదలకు ప్రయోజనం
- గత ఆరు నెలల కాలంలో రాష్ట్రంలో 41 లక్షల మందికి ప్రభుత్వం కొత్తగా రేషన్ పంపిణీ చేసింది

హైదరాబాద్,జూలై11,(నిజం చెపుతాం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను జారీ చేసే దిశగా నిర్ణయాన్ని తీసుకుంది.రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారందరికీ శుభవార్త వినిపించింది. కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయనుంది.ఈ నెల 14 వ తేదీన తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంగా రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని పంపిణీ చేయనుంది తెలంగాణ ప్రభుత్వం.



02

## ఆసుపత్రి నుంచి కేసీఆర్ డిశ్చార్జి

- సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో మరోసారి వైద్య పరీక్షలు చేయించుకున్న మాజీ సీఎం కేసీఆర్
- వారం రోజుల క్రితం రెండు రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన కేసీఆర్

## వారం రోజుల పాటు ప్రభుత్వం కార్యాచరణను గమనిస్తాం

### - బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

- ఆర్డినెన్స్ తీసుకు వస్తామని చెప్పినందున రైల్ రోకోను వాయిదా వేస్తున్నట్లు కవిత వెల్లడి
- ఆర్డినెన్స్ తేవాలనుకుంటే 18 నెలలు ఎందుకు ఆగారని ప్రభుత్వానికి నిలదీత
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- బీసీ రిజర్వేషన్లపై మంత్రి చెప్పారు కానీ, కొన్ని అనుమానాలు ఉన్నాయి



02

## హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

- వ్యాపారాలకేమో హిందీ కావాలి... మరి హిందీ నేర్చుకోవడానికి ఇబ్బంది ఏంటి?
- హైదరాబాదులో రాజ్య భాషా విభాగ స్వర్ణోత్సవ వేడుకలు
- హాజరైన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- హిందీ దేశ భాష అని వెల్లడి
- హిందీ నేర్చుకుంటే మరింత బలపడతామని స్పష్టీకరణ



02

## హైకోర్టులో సిద్ధరామయ్యకు ఊరట

### కేసును తాత్కాలికంగా నిలిపివేసిన హైకోర్టు

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయనపై బీజేపీ దాఖలు చేసిన పరువునష్టం కేసును హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. 2023 ఎన్నికల సమయంలో... 'అవినీతి రేటు కార్డు' ప్రకటనపై బీజేపీ పరువునష్టం కేసు దాఖలు చేసింది. ఇందులో సిద్ధరామయ్య, రాహుల్ గాంధీ, డీకే శివకుమార్ పేర్లను చేర్చింది.



## ధవళేశ్వరం వద్ద గోదావరి ఉగ్రరూపం...

- మహారాష్ట్ర, తెలంగాణలో వర్షాలు
- గోదావరికి పోటెత్తుతున్న వరద నీరు
- ధవళేశ్వరం బ్యారేజీ 175 గేట్లు ఎత్తివేత



02

## ఇంజనీరింగ్ కాలేజీలకు హైకోర్టులో నిరాశ

- ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలకు తెలంగాణ హైకోర్టులో నిరాశ..
- ఫీజులు పెంచాలన్న ప్రైవేట్ కాలేజీల అభ్యర్థనను తిరస్కరణ
- ఆరు వారాల్లోగా ఫీజులు ఫిక్స్ చేయాలని ఫీజుల నియంత్రణ కమిటీకి ఆదేశం

02



# అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తాం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను జారీ చేసే దిశగా నిర్ణయాన్ని తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారందరికీ శుభవార్త వినిపించింది. కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయనుంది. ఈ నెల 14 వ తేదీన తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంగా రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని పంపిణీ చేయనుంది తెలంగాణ ప్రభుత్వం. కొత్త రేషన్ కార్డుల పంపిణీ ద్వారా 11.30 లక్షల మంది నిరుపేదలకు ప్రయోజనం చేకూరనుంది. గత ఆరు నెలల కాలంలో రాష్ట్రంలో 41 లక్షల మందికి ప్రభుత్వం కొత్తగా రేషన్ పంపిణీ చేసింది. కొత్తగా జారీ చేసిన రేషన్ కార్డులతో కలిపి రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య రికార్డు స్థాయికి చేరుతుంది. మొత్తంగా 94,72,422 లక్షలను అందుకుంటుంది మొత్తంగా 3 కోట్ల 14 లక్షల మందికి లబ్ది చేకూరనుంది. కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడానికి ఉద్దేశించిన విధి విధానాలు, మార్గదర్శకాలను రేవంత్ సర్కార్ గతంలోనే విడుదల చేసిన విషయం తెలిసిందే రేషన్ కార్డులపై చాలాకాలంగా అపరిష్కృతంగా ఉంటూ వస్తోన్న విజ్ఞప్తులను పరిష్కరించే దిశగా ముందడుగు వేసింది తెలంగాణ ప్రభుత్వం. కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి జిల్లా కలెక్టర్లు/గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్కు పంపిస్తారు. మండల స్థాయిలో ఎంపీడీఓ/ పట్టణ స్థాయిలో మున్సిపల్ కమిషనరు ఈ జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉంటుంది. జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారు. ముసాయిదా జాబితాను గ్రామ సభ, వార్డు సభల్లో ప్రదర్శిస్తారు. అందులో పొందుపరిచిన వివరాలను చదివి వినిపిస్తారు. దీనిపై చర్చించిన తరువాత ఆమోదిస్తారు. గ్రామ లేదా వార్డు సభల్లో ఆమోదం పొందిన లబ్దిదారుల అర్హత జాబితాను మండలం/మున్సిపల్ స్థాయిలో ఇచ్చిన లాగిన్లో నమోదు చేయాల్సి ఉంటుంది. జిల్లా కలెక్టర్/జిహెచ్ఎంసీ కమిషనర్ లాగిను పంపించాల్సి ఉంటుంది. ఈ జాబితా పట్ల జిల్లా కలెక్టర్/జీహెచ్ఎంసీ కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేస్తే పౌర సరఫరాల శాఖ కమిషనర్ కు పంపిస్తారు. దీని ఆధారంగానే పౌర సరఫరాల శాఖ కమిషనర్ కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తారు. అర్హత కలిగిన వ్యక్తికి ఒకే ఒక్క రేషన్ కార్డు ఉండేలా చర్యలు తీసుకుంటారు అధికారులు, రేషన్ కార్డుల్లో సభ్యుల చేర్పులు, తొలగింపు చర్యలను సంబంధిత అధికారులు చేపట్టారు. మరో విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడానికి ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు అధికారులు రాష్ట్రవ్యాప్తంగా 90 లక్షల రేషన్ కార్డులు వినియోగంలో ఉంటోన్నాయి. దీనికి అదనంగా కొత్తగా మరో ఆరు లక్షల వరకు కార్డులు అందజేయనుంది ప్రభుత్వం.

# వారం రోజుల పాటు ప్రభుత్వం కార్యాచరణను గమనిస్తాం

స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పడం సంతోషకరమని, అయితే తమకు కొన్ని అనుమానాలు ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆర్డినెన్స్ తీసుకురావడాన్ని తాము స్వాగతిస్తున్నామని, అందుకే ఈ నెల 17న తలపెట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆర్డినెన్స్ జారీ చేసిన వెంటనే రిజర్వేషన్లను అమలు చేయగలిగితే కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు ఎందుకు వేచి చూసిందని కవిత ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసమే అలా చేశారని తాము భావిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే రిజర్వేషన్ల చుట్టూ రాజకీయాలు చేస్తోందని ఆమె విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, దీంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాజ్యాంగ సవరణ జరిగితే బీసీలకు రాజకీయంగా హక్కులు లభిస్తాయని కవిత అన్నారు. విద్య, ఉద్యోగాల గురించి కూడా ప్రభుత్వం స్పష్టతనివ్వాలని ఆమె డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని, కాబట్టి తలుచుకుంటే ఒక్క నిమిషంలో రాజ్యాంగ సవరణ చేసి ఇవ్వవచ్చని అన్నారు. కానీ ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. తప్పులన్నీ కాంగ్రెస్ పైకి నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారేమోనని ఆరోపించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఆమె అన్నారు. బీసీ బిల్లును షెడ్యూల్ -9లో పెట్టాలని, దీని కోసం బీసీ బిడ్డ, కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలని కవిత విజ్ఞప్తి చేశారు. ఆర్డినెన్స్ తీసుకువస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినందున, ఈ వారం రోజులు ప్రభుత్వ కార్యాచరణను గమనించి, అందుకు అనుగుణంగా తాము నిర్ణయం తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.

# వ్యాపారాలకేమో హిందీ కావాలి... మరి హిందీ నేర్చుకోవడానికి ఇబ్బంది ఏంటి?

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఐటీ రంగంలో విజయం సాధించడానికి ఆంగ్లం ఎంత ముఖ్యమో, దేశంలో ఎక్కువ మంది మాట్లాడే హిందీని నేర్చుకోవడం వల్ల కూడా అంతే ప్రయోజనం ఉంటుందని ఆయన అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో ఏర్పాటు చేసిన రాజ్య భాషా విభాగ స్వర్ణోత్సవ వేడుకల్లో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, దక్షిణ భారతీయ సినిమాలలో 31 శాతం హిందీ డబ్బింగ్ ద్వారానే ఆదాయం వస్తుందని గుర్తు చేశారు. వ్యాపారానికి హిందీ అవసరమైనప్పుడు, నేర్చుకోవడానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. తన సినిమాలో "ఏ మేరా జహా" అనే హిందీ పాట పెట్టడానికి గల కారణాన్ని వివరిస్తూ, మాతృభాష తెలుగు అయినప్పటికీ, హిందీ దేశ భాష అని చెప్పడానికే అలా చేశానని తెలిపారు. హిందీ నేర్చుకోవడం అంటే మన ఉనికిని కోల్పోవడం కాదని, మరింత బలపడటమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మరో భాషను అంగీకరించడం ఓటమి కాదని, కలిసి ప్రయాణించడమని ఆయన ఉద్ఘాటించారు. విద్య, వైద్యం, వ్యాపారం, ఉపాధి వంటి రంగాలలో భాషా అవధులు చెరిగిపోతున్న ఈ సమయంలో హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం వంటి మాతృభాషల పట్ల గౌరవం ఉండాలని చెబుతూనే, హిందీని పెద్దమ్మ భాషగా అభివర్ణించారు. ఇంట్లో మాట్లాడుకోవడానికి మాతృభాష ఉండగా, దేశ సరిహద్దులు దాటితే హిందీ రాజ్య భాషగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచం విడిపోవడానికి కారణాలు వెతుకుతుంటే, భారతదేశం మాత్రం ఒకే భాషతో ఏకం కావాలని చూస్తోందని, అది హిందీతో సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఒక బెంగాలీ గీతం జాతీయ గీతమైందని, ఒక పంజాబీ దేశం కోసం పోరాడారని, రాజస్థాన్కు చెందిన రాణప్రతాప్ శౌర్యానికి చిహ్నంగా నిలిచారని, తమిళనాడుకు చెందిన అబ్దుల్ కలాం మిస్సైల్ మ్యాన్ అయ్యారని, మద్రాస్ ప్రెసిడెన్సీకి చెందిన వ్యక్తి రూపొందించిన మువ్వన్నెల జెండా దేశానికి తిరంగా అయిందని ఆయన గుర్తు చేశారు. ప్రతి భాషా జీవ భాష, మాతృ భాష అయినప్పటికీ, రాజ్య భాష మాత్రం హిందీయేనని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే ను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదు

## -కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్

రాజపేట, జూలై 11(నిజంచెపుతాం) ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదని రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నెమిల మహేందర్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బుడిగే పెంటయ్య గౌడ్ పేర్కొన్నారు. ఆలేరు ఎమ్మెల్యే నెల జీతం మీద బీఆర్ఎస్ నాయకులు ఆరోపాలు అర్ధరహితమని, ఎమ్మెల్యే నెల జీతం పేద ప్రజలకే అంకితం అని ప్రతి నెల ఎంతోమంది పేదల కుటుంబాలకు పెళ్లిళ్లకు, హాస్పటల్ కు అంబులెన్స్ సౌకర్యం, ఈమధ్య వాసాలమర్రి గ్రామంలో ఆకుల ఆగవ్వ కు బహిరంగంగా స్టేజ్ పైన రూ.1 ఒక లక్ష ఇల్లు నిర్మాణం కోసం ఇచ్చాడని, ఇచ్చింది బీఆర్ఎస్ నాయకులకు కనబడతలేదా అని విమర్శించారు.. మాఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జోలికి వస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుల్లెన ఐలయ్య, సంధిలా బాలరాజు, బాలు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వ్యాస పూర్ణిమ



తుర్కపల్లి ,జూలై 11(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వ్యాస పూర్ణిమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గురుపౌర్ణమి సందర్భంగా వివిధ రంగాల్లో నిష్టాతులైన గురువులను, కళాకారులను, కులవృత్తి కళాకారులను, గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉందని వాళ్ల సేవలు ఈ సమాజనికి ఎప్పటికీ అవసరమని అన్నారు . ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పోరెడ్డి మాధవి లత, సుంకరి శివమణి, పండితులు ప్రేమ్ కిషోర్ పాండే, అన్నోజు సిద్ధి రామచారి, వడ్రంగి కూరెళ్ల గురువాచారి ,దర్జీ ఆదిమూల వీరస్వామి, కార్వింగ్ తిప్పారం నాగేష్, స్వర్ణకారులు బ్రహ్మచారి, గాయకులు కళాశికం జగదీష్, కూరెళ్ళ సందీప్ చారి, డప్పు కళాకారులు ఎల్లయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోకొండ లక్ష్మీనారాయణ గౌడ్, ఆకుల రమేష్, చాంద్ పాషా, డొంకెన రాజు, జక్కుల వెంకటేష్ ,ఏడుముల ఆంజనేయులు, బినారం కనకయ్య, చిలుకూరు రమేష్, పాముల రామచంద్రం, గోర్ల రామచంద్రం, మేకల పాండు, తాడికొండ నరసింహులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలి



తుర్కపల్లి, జూలై 11(నిజం చెపుతాం) : ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని జెడ్పీ సీఈవో ఎన్. శోభారాణి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని నర్సరీని ,ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించారు. అనంతరం ఫ్రైడే డ్రై డే సందర్భంగా ములకలపల్లి గ్రామాన్ని సందర్శించి ఎస్టీ గురుకుల పాఠశాలను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం తగు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శైలజ పాల్గొన్నారు.

# త్వరలోనే రోహిత్ వేముల చట్టాన్ని తీసుకొస్తాం

దేశంలోని దళితులు, ఆదివాసీలకు గౌరవం లేకుండా బీజేపీ వ్యవహరిస్తోందని విమర్శించారు. దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించేవారికి బీజేపీ పదవులు ఇస్తుందని దుయ్యబట్టారు. వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని... బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమని చెప్పారు. ప్రతి పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై కూడా భట్టి విక్రమార్క విమర్శలు గుప్పించారు. రోహిత్ వేముల చనిపోతే ఆయన కుటుంబాన్ని కేసీఆర్ కనీసం పరామర్శించలేదని విమర్శించారు. యూనివర్సిటీల సంక్షేమాన్ని ఏ రోజూ పట్టించుకోలేదని మండిపడ్డారు.

# ఆసుపత్రి నుంచి కేసీఆర్ డిశ్చార్జి

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. వైద్య పరీక్షల నిమిత్తం ఆయన నిన్న మరోమారు సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చేరారు. వైద్య పరీక్షల అనంతరం వైద్యులు డిశ్చార్జ్ చేయడంతో ఆయన హైదరాబాద్ నందినగర్లోని తన నివాసానికి చేరుకున్నారు. అనారోగ్యంతో వారం రోజుల క్రితం ఆయన యశోద ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. రెండు రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఈ నెల 5వ తేదీన డిశ్చార్జ్ అయ్యారు. అయితే, ఆ సమయంలో వారం తర్వాత మళ్లీ ఆసుపత్రికి రావాలని వైద్యులు సూచించిన నేపథ్యంలో ఆయన నిన్న ఉదయం ఆసుపత్రికి వెళ్లి జాయిన్ అయ్యారు. ఆసుపత్రిలో అన్ని పరీక్షలు చేయించుకున్న అనంతరం కె. చంద్రశేఖర్ రావు సాయంత్రం డిశ్చార్జ్ అయ్యారు. ఆయన వెంట ఆయన సతీమణి శోభ, మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ తదితరులు ఉన్నారు.

# ధవళేశ్వరం వద్ద గోదావరి ఉగ్రరూపం

మహారాష్ట్ర, తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరికి వరద పోటెత్తుతోంది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. వరద తాకిడి పెరగడంతో అధికారులు బ్యారేజీ మొత్తం 175 గేట్లను ఎత్తేశారు. దీంతో 2,00,600 క్యూసెక్కుల నీరు సముద్రంలోకి వెళుతోంది. వరద కారణంగా పలు లంక గ్రామాలు నీట మునిగాయి. కోనసీమ జిల్లాలోని లంక గ్రామాల్లో నీరు చేరుతోంది. నాలుగు గ్రామాలకు బయటి ప్రపంచంతో పూర్తిగా సంబంధాలు తెగిపోయాయి. అత్యవసరమైన వారు పడవలపై ప్రయాణం చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



డిండి జులై 11, నిజంచెపుతాం : 2023 సాధారణ ఎన్నికల్లో బీసీ లకు స్థానిక ఎన్నికలలో 42% రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థలో బీసీ లకు 42% రిజర్వేషన్ ల ఆర్డినెన్సు తెచ్చినందుకు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డ మీది సాయి గారి ఆధ్వర్యంలో నేడు డిండి మండల కేంద్రం లో గౌరవ శ్రీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి డిండి మండల కేంద్రంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వ వెనుకబడిన తరగతుల వారికి పార్టీ పరంగా ప్రభుత్వం పరంగా ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత %దీ=ూ ఖజ=% ప్రభుత్వం బీసీలను ఓట్ల కోసం వాడుకున్నారే తప్ప వాళ్ళ అభ్యున్నతి కోసం పాటుపడలేదన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం రాములు మేకల కాశన్న బాధమోని శ్రీనివాస్ గౌడ్ నూకం వెంకటేష్ ఏం ఏ కలీమ్ మైనారిటి అధ్యక్షులు షేఖ్ ఉమర్ మహమ్మద్ ఖయ్యూమ్ మహమ్మద్ సలీం పొలం శ్రీనివాసులు కటికర్ల సాయిబాబు కటికర్ల పర్వతాలు కొంపల్లి వేణుగోపాల్ షబ్బీర్ గొడుగు తిరుపతయ్య హాబీబ్ ఆసిఫ్ శివ తదితరులు పాల్గొన్నారు.

# గంధమల్ల రిజర్వాయర్ సర్వే పనులు ప్రారంభం



తుర్కపల్లి ,జూలై 11(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో రిజర్వాయర్ సర్వే పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్వే పనులను తహసిల్దార్ దేశ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్కు కావలసిన 1000 ఎకరాలకు ఒక్క ఎకరానికి 24 లక్షల 50 వేల రూపాయల పరిహారాన్ని రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. రైతులందరూ ప్రాజెక్టు నిర్మాణం కోసం సంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ, రెవెన్యూ శాఖ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలి

పాలకవీడు జూలై 11నిజం చెపుతాం న్యూస్ సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమి నందు సర్వేనెంబర్ 445 మరియు 99 నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కమ్యూనిటీ హాలు నిర్మాణమునకు స్థలము కేటాయించవలసినదిగా ఎమ్మార్వో గారికి పాలకీడు మండల ఎంఆర్పిఎస్ పక్షాన వినతి పత్రం అందించడం జరిగినది అదే సమయంలో స్థల కేటాయింపు తో పాటు భవన నిర్మాణమునకు ప్రభుత్వం ద్వారా నిధుల సిఫారసు కు సహకరించవలసినదిగా వారిని వినతిపత్రంలో విన్నవించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ పాలకీడు మండల ఇన్చార్జి ఇంజమూరి మల్లయ్య మాదిగ కోయించారు పోతుగంటి మధు మాదిగ పాలకీడు గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మీసాల బాలయ్య మాదిగ మాతంగి ఏసురత్నం మాదిగ కొత్తపల్లి సుందరయ్య మాదిగ నిమ్మాది సుందరయ్య మాదిగ మాతంగి



సోమయ్య మాదిగ నిమ్మాది కొండలు మాదిగ గుబ్బపల్లి సైదులు మాదిగ బరిగల విజయ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నాగారం జులై 11.నిజం చెపుతాం నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలోఆలకుంట్లసత్తయ్య, మరియు దండుగ సోమక్క మృతి చెందగా శుక్రవారం వారి పార్థివ దేహానికిపూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. సత్తయ్య కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు జంగిలి ఉపేందర్ రావ్ 2000 రూపాయలు, 50 కిలోల బియ్యం సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోమాజీ సింగిల్ విండో చైర్మన్ గుంటకండ్ల అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ సరస్వతి వెంకన్న, కడియం లింగయ్య, జాన్ వెస్లీ, ఎస్.కె దస్తగిరి, యాకువలి, జంపాల జనార్దన్, కలేట్లపల్లి రాములు, వెంకన్న, గట్టు రవి, ఆలకుంట్ల శీను, తిగుళ్ల సురేష్, సంపత్ నరసింహ, వంగూరి కోరయ్య, లింగమల్లు, ఆలకుంట్ల వెంకన్న,తదితరులు పాల్గొన్నారు



# మున్సిపాలిటీ పరిధిలోని వీధులన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలి అవగాహన ర్యాలీ..

నేరేడుచర్ల,జూలై 11/ నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా 39వ రోజు ప్రోగ్రాం లో శుక్రవారం నాడు పురపాలక సంఘం పరిధిలోని 09వ వార్డులోని కో-ఆపరేటివ్ బ్యాంక్ ఏరియా యందు డెంగ్యూ %డ% మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై-డే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించటం జరిగినది. మురుగు కాల్వలు పూడికలు తీయించటం జరిగినది. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు ఏర్పాటు చేయుటకు మరియు స్ట్రీట్ వెండార్స్ లకు సంఘాల గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మాలు, ఆర్. పి లు సర్వే నిర్వహించటం జరిగినది. 09వ వార్డులోని కో-ఆపరేటివ్ బ్యాంక్ సొసైటీ ఆఫీస్ ఏరియా యందు నల్లా కనెక్షన్ ఆన్లైన్ కానీ ఇండ్లను గుర్తించుటకు పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టటం జరిగినది మరియు మురుగు కాల్వల వెంట గడ్డి



పెరుగకుండా గడ్డి మందు స్ప్రే చేయించటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో గౌరవ కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి , కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్. పి లు, ప్రజా ప్రతినిధులు, సమబావన సంఘం సభ్యులు, ప్రజలు 9వ వార్డు పరిధిలోని మహిళలు తదితరులు పాల్గొన్నారు

# మూడు రోజుల క్రితం అదృశ్యం...నేడు ఇంట్లో శవమై

**- కోకస్ మన్నూరు గ్రామంలో యువకుడు మృతి**



ఇచ్చోడ జులై 11,(నిజం చెపుతాం న్యూస్) ఆ యువకుడు మూడు రోజుల క్రితం అదృశ్యమయ్యాడు. తన సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ పెట్టుకుని కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. మూడు రోజుల అనంతరం శుక్రవారం పాత ఇంట్లో శవమై కనిపించడంతో ఆ కుటుంబంలో విషాదం అలుముకుంది. ఇచ్చోడ మండలంలోని కోకస్ మన్నూర్ గ్రామానికి చెందిన కామ్రే గణేష్ అనే యువకుడు అటు నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మూడు రోజుల క్రితం తన ఆటోను గ్రామంలోని జిపి ఎదుట ఉంచి, సెల్ఫోన్ స్విచ్ ఆఫ్ పెట్టుకుని కనిపించకుండా వెళ్ళిపోయాడు. ఆయన ఆచుకి కోసం వెతికిన జాడ కనిపించలేదు. శుక్రవారం ఉదయం తల్లి లక్ష్మీబాయి పాత ఇంటికి వెళ్లి, తలుపులు తీయడంతో మంచంపై గణేష్ వికతజీవిగా పడి ఉన్నాడు. మిత్రుడికి భార్య, ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. మృతికి గల కారణాలు తెలియజేస్తామని పోలీసులు విచారిస్తున్నారు.

# ఎనిమిది పదుల వయస్సులో పట్టు సడలని సంకల్పం..

**- .80 ఏడ్ల వయస్సులోని ద్విచక్ర వాహనం నేర్చుకుంటూ ఆశ్చర్యపరుస్తున్న వృద్ధుడు**

నేరడిగొండ జులై 11,(నిజం చె చెపుతాంన్యూస్) అక్షరాల ఎనభై సంవత్సరాల వయసులో పట్టు వదలని విక్రమార్కుడిగా నూతన ఉత్తేజంతో ద్విచక్ర వాహనాన్ని నేర్చుకుంటున్న ఈయన పేరు గడ్డం గంగారం... ఈయనది అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం వాగ్దారి గ్రామం.. ఎనిమిది పదుల వయస్సులోనే సైతం తనకున్న ఐదుఎకరాలలో వ్యవసాయం చేస్తున్న గంగారం వయస్సు దృశ్య నడుస్తూ చేనుకు వెళ్లడం ఇబ్బంది మారుతుంది. దీంతో ద్విచక్ర వాహనంపై అయితే సులభంగా రాకపోకలను సాధించవచ్చు అని అనుకున్నాడు. అనుకున్నదే తడువుగా సెకండ్ హ్యాండ్ టీవీఎస్ ఎక్సెల్ ను కొనుగోలు చేసి, ఎవరి సహాయం లేకుండా ఒంటరిగానే ఎనిమిది పదుల వయసులోనే టీవీఎస్ ఎక్సెల్ నేర్చుకుంటున్నాడు. వాగ్దారి రోడ్డుపై తడబడుతూ టీవీఎస్ ఎక్సెల్ నడవడం సాధన చేస్తూ కనిపించిన గంగారామును పలకరించగా, నా చేను కు నడుచుకుంటూ వెళ్లడం కష్టతరం అవుతుందని, ద్విచక్ర వాహనం ఉంటే సులభంగా చేనుకు రాకపోకలను కొనసాగించవచ్చు, అంతేకాకుండా యూరియా బస్తాల వంటి బరువులను సైతం సులభంగా తీసుకెళ్లొచ్చు అనుకుని సెకండ్ హ్యాండ్ టీవీఎస్ ఎక్సెల్



ను కొనుగోలు చేశాను. నాకు ఇది మరకు ద్విచక్ర ఆహా నన్ను నడపడం రాదు.. రెండు రోజులు కాదన చేస్తే అదే వస్తుంది అనే సంకల్పంతో సాధన చేస్తున్నాను. ఇప్పుడు దాదాపు నేర్చుకున్నాను, నేర్చుకున్నాలనే సంకల్పం బలంగా ఉంటే వయసు అడ్డం వస్తుందా చెప్పండి, అంటూ చెప్పుకొచ్చాడు గంగారం.

# స్వచ్ఛంద సేవ సంస్థల పేరిట వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు ఎస్పీ అఖిల్ మహాజన్...

ఇచ్చోడ జులై 11,(నిజం చెపుతాం న్యూస్) స్వచ్ఛంద సేవ సంస్థల పేరిట జనాలను బెదిరించి, వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు... ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం మీడియాలతో మాట్లాడిన ఆయన జిల్లాలో పలువురు ఫౌండేషన్, గ్రూప్స్, యూత్ పేరిట కొన్ని సంస్థలను నెలకొల్పి జనాలను బ్లాక్మెయిల్ చేస్తూ వసూళ్లకు పాల్పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని, రెండు మూడుసార్లు సేవా కార్యక్రమాలు చేసి, బెదిరింపులకు పాల్పడుతూ వసూళ్లకు పాల్పడితే అది ఆమోదయోగ్యం కాదని అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాంటి వారు ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలని, వారిపై




కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# ట్రాన్స్ఫార్మర్లతో పొంచి ఉన్న ప్రమాదం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 11 (నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా దిలవర్ పూర్ మండల్ కాల్వ ఈనెల 09 బుధవారం రోజున కుర్మే సురేష్ అని గొర్ల కాపరి కి చెందిన ట్రాన్స్ఫార్మర్ పక్కకు పచ్చని గడ్డి కనిపించడంతో ఆ యొక్క గడ్డిని తినడానికి వెళ్లిన నాలుగు గోర్లు విద్యుత్ తీగలు తలిగి అక్కడికక్కడే మృతి చెందాయి ఆ యొక్క సంఘటన మరువక ముందే మరో రెండు ట్రాన్స్ఫర్ ల దగ్గర పచ్చడి గడ్డి తీగలతో ట్రాన్స్ఫర్ కు అల్లుకొని కనిపించడంతో కాల్వ గ్రామస్తులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు అక్కడ తిరుగుతున్న పశువులు ఎప్పుడు ఆ గడ్డి ని తినడానికి వెళ్తే పశువులకే కాకుండా మనుషులకు కూడా ప్రమాదం జరగవచ్చు అని కాల్వ గ్రామస్తులు వాపోతున్నారు దయచేసి విద్యుత్ అధికారులు స్పందించి యొక్క ట్రాన్స్ఫార్మర్ లను ఊరి బయట తీసుకెళ్లి బిగించాలని ఇదివరకు విద్యుత్ అధికారి ఏఈ కి ఎన్నిసార్లు వినతిపత్రం ఇచ్చిన కాల్వ గ్రామస్తులపై కొంచెం కూడా జాలి కలగడం లేదు ముసలి వర్షాకాలం విద్యుత్ అధికారులు మాత్రం వర్షం పడినప్పుడు విద్యుత్ స్తంభాలను తాకడం గాని ముట్టడం గాని చేయకండి అని సోషల్ మీడియాలో ఎన్నిసార్లు వీడియోలు వైరల్ చేసినా కూడా



అలాంటి అధికారులు మాత్రం ఈ యొక్క ట్రాన్స్ఫార్మర్లను పట్టించుకోకపోవడంతో ఇలాంటి ట్రాన్స్ఫార్మర్ల వైపు కన్నెత్తి చూసి చూడకుండా వెళ్ళిపోతున్నారు ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి యొక్క ట్రాన్స్ఫార్మర్లను ఊరిలో నుండి తొలగించి ఊరి బయట బిగించాలని కాల్వ గ్రామస్తులు కోరుతున్నారు లేనిపక్షంలో గ్రామస్తులు ఆందోళన చేపడతామని తెలియజేశారు

# చెరువుల మరమ్మతు పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలి

**- పవార్ రామారావు పటేల్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 11(నిజం చెపుతాం) తానూర్ మండలంలోని బో%శీ%డ్రెడ్ గ్రామంలో చెరువు మరమ్మతు పనులకు రూ 35.10 లక్షల నిధులను ప్రభుత్వం మంజూరు చేయగా, ఈ రోజు చెరువు మరమ్మతు పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ.. రెండేళ్ల క్రితం అకాల వర్షాలతో చెరువు కట్ట పూర్తిగా తెగి పంటలు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయని చెప్పారు. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టాలని ఆదేశించారు. అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని సూచించారు. సాకాలంలో మరమ్మతులు



పూర్తిచేసి ఆయకట్టు సాగయ్యేలా అధికారులు కృషి చేయాలని.. అలసత్వం వహిస్తే సహించేది లేదని ఈ సందర్భంగా తెలియజేశారు.

# నకిలీ పోలీసుల ముఠా గుట్టు రట్టు...

**- నాలుగు రాష్ట్రాల్లో రూ.18 లక్షల వరకు మోసం**

**- ఇచ్చోడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు, నలుగురు అరెస్ట్**

ఇచ్చోడ జులై 11,(నిజం చెపుతాం న్యూస్) అదిలాబాద్ జిల్లాలో నకిలీ పోలీసుల గుట్టు రట్టు అయ్యింది. పోలీసుల అవుతారమెత్తి ప్రజలను మోసగిస్తూ, డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్న ముఠాలను అరెస్టు చేసినట్లు శుక్రవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. నకిలీ పోలీసుల రూపంలో ఐదుగురు సభ్యులు ముఠా..నగల దుకాణాల యజమానులను ఫోన్ చేసి బంగారం అమ్మకాలలో మోసాలకు పాల్పడుతున్నారని వారిపై బెదిరింపులకు దిగారని తెలిపారు. ఇచ్చోడ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు వెల్లడించారు.తెలంగాణ, ఏ పీ,కర్ణాటక,తమిళనాడు రాష్ట్ర లో



సుమారు రూ .18 లక్షల వరకు మోసం చేసి వ్యాపారం చేశారని,అందులో నష్టాలు రావడంతో మళ్లీ మోసాలకు పాల్పడడం ప్రారంభించారని అన్నారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేశామని.. ఒకరు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. వీరి వద్ద నుంచి ఒక్క బిలోన కారు, బైకు, ఆటోతో పాటు బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుల పై రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో కేసులు ఉన్నాయని ఎస్పీ మహాజన

# రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయండి...

బోథ్ జులై 11,(నిజం చ చెపుతాం న్యూస్) బోథ్ నియోజకవర్గ కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని బోథ్ మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం హైదరాబాదులోని ప్రజా భవన్ లోని అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి విన్నవించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆనాడు పిసిసి అధ్యక్షుడిగా ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోథ్ ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. బోథ్ నుంచి తరలిపోయిన కార్యాలను తిరిగి బోథ్ కు తప్పించాలని కోరారు. బోథ్ ప్రాంతాన్ని పర్యటకంగా అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ



మంత్రి అయితే రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాపురావు,చంటి, బోథ్ డివిజన్ ఆత్మ చైర్మన్, గోల్డ్ రాజు యాదవ్, మెరుగు నరసింహదాస్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్య పెంపే లక్ష్యం...

**- డీఐఈఓ భానునాయక్.**

నేరేడుచర్ల, జూలై 11/నిజం చెపుతాం న్యూస్ : ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంపే లక్ష్యంగా ప్రతి అధ్యాపకుడు పని చేస్తున్నారని సూర్యాపేట డిఐ.ఈఓ.భానునాయక్ అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలోని ఎనిమిది ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇప్పటికే 1500 అడ్మిషన్లు అయ్యాయని తెలిపారు. ఇంకా అడ్మిషన్ల సంఖ్య పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. నేరేడుచర్ల కళాశాలలో ప్రస్తుతం 122 మంది విద్యార్థులు కాళాశాలకు వస్తున్నాయని, ఇంకా అడ్మిషన్లు పెంచాలని సూచించారు. అడ్మిషన్ల సంఖ్య పెంచడానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. కొందరు పాఠాలు బోధిస్తుందటే మరి కొంత మంది అధ్యాపకులు గ్రామాలను సందర్శించి విద్యార్థులను కళాశాలలో చేర్పించే విధంగా చూడాలన్నారు. ఇప్పటికే చేరిన విద్యార్థులు టీసీలు తెప్పించేలా



చర్యలు తీసుకోవాలని కోరారు. క్రమం తప్పకుండా విద్యార్థులను కళాశాలకు హాజరేయ్యాలా చూడాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు మద్దిమడుగు సైదులు, కేవిఎల్ఎన్రావు, నరేందర్, నరసింహా చారి, గణేష్, అంజయ్య, సునీత, వెన్నెల, ప్రసాదు, అపర్ణ, వీరేష్, వీరు తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ జనాభా దినోత్సవం...

**- శరీరం మరియు మనస్సు సిద్ధంగా ఉన్నపుడే తల్లి కావడానికి సరైన సమయం**
**- ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటాము**

పాలేరు, జూలై 11( నిజం చెపుతాం న్యూస్ )ప్రపంచ వ్యాప్తంగా జనాభాకు ఆరోగ్య నికి సంబందించిన అంశాలపై అవగాహనా పెంచడానికిఈ ప్రత్యేక రోజు ఉపయోగపడుతుంది.
ఈ కార్యక్రమం లో
మండల వైద్యాధికారి అంకం అరుణదేవి పాల్గొని మాట్లాడుతు,
కుటుంబ నియంత్రణ
ఆరోగ్య సంరక్షణ
లింగ సమానత్వం
పేదరికం మరియు మానవ హక్కుల వంటి కీలకమైన సమస్యలపై అవగాహనా కల్పించారు.




ఈ యొక్క కార్యక్రమం లో సి హెచ్ ఓ మధుసుధానరావు
ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయినరామారావు,
పిహెచ్ఎన్ రాణి,
సూపర్ వైజర్స్ లత, పద్మావతి,
ఏ యన్ మ్స్ రత్నకుమారి, మమత, కృష్ణమణి, హేమలత, పద్మావతి, వసంత, ఆశాకార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల లో ఘనంగా మత్స్య రైతు దినోత్సవం.





**- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మత్స్య రైతులకు ఘనంగా సన్మానం.**

నేరేడుచర్ల, జూలై 11 (నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మత్స్యరైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల చెరువు సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్యను రైతులు కొణతం సైదిరెడ్డి, బల్లె బాబ్జిని శాలవాలతో సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్లు బట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి యూసుఫ్, కోశాధికారి నాగేశ్వరరావు, సభ్యులు తక్కెళ్ళ నాగార్జున, చిలకరాజు శ్రీను రైతులు తదితరుల పాల్గొన్నారు.

# డిటిఓ ఆఫీసర్ని మర్యాదపూర్వకంగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం

తల్లాడ జూలై 11(నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం ముత్తగూడెం డిస్టిక్ మోటార్ వెహికల్స్ అధికారులను మర్యాదపూర్వకముగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎనుముల రుక్మిణి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ తెల్లూరి చిన్న యేసు అదే విధంగా డిటిఓ గారితో పది నిమిషాలు మాట్లాడటం జరిగినది శబ్ద కాలుష్యం మీద హెల్మెట్ లైసెన్స్ టూవీలర్ బైక్ పై ముగ్గురు ప్రయాణం చేయటం 18 సంవత్సరాల లోపు పిల్లలు బండి తోలటం దానిపై చర్చించటం జరిగినది అదేవిధంగా శబ్ద కాలుష్యం మీద ర్యాలీని అధికారుల ద్వారా చేయాలనే అడగగా వెంటనే స్పందించి తప్పకుండా ర్యాలీని



చేద్దాం అని చెప్పినటువంటి డిస్టిక్ మోటర్ వెహికల్స్ అధికారి రాజశేఖర్ కు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉన్నాము

# బోనకల్ క్రాస్ రోడ్ నందు స్త్రీటి క్యాంటీన్ ప్రారంభం

బోనకల్ జూలై 11, నిజం చెపుతా%శీ%: బోనకల్ క్రాస్ రోడ్ నందు చిన్నబి రవల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ కమిటీ మెంబర్ కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక సభ్యుడు కోటపర్తి ప్రమీల సతీష్ నూతనంగా ఏర్పాటు చేసిన స్త్రీ టీ క్యాంటీన్ ప్రారంభోత్సవం చేసిన మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాలపల్లి ప్రేమ్ కుమార్, జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రెటరీ బద్రు నాయక్, సతీష్,చిన్న బీరవల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు చంద్ర లక్ష్మీ కిరణ్, చిన్నబిరవల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గత్తం బాలరాజు, కాంగ్రెస్ కమిటీ సభ్యులు మర్సకట్ల సంజీవరావు,



భూషి శివాజీ, బుద్ధ భూపాల్, ఖమ్మం పాటి యోహాను, ముల్లపాటి అబ్రహం,తోటమాల రవి, గుజ్జు రాజేంద్రప్రసాద్, గత్తం పున్నారావు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కాయకల్ప అవార్డుకు... కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఎంపిక







**- సూపర్ డెంట్... సాయి వర్ధన్**

చర్ల జూలై 11 (నిజం చెపుతాం) కాయకల్ప అవార్డుకు చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఎంపికైనట్లు ఆసుపత్రి సూపర్డెంట్ సాయి వర్ధన్ శుక్రవారం వెల్లడించారు ఉత్తమ ప్రమాణికాలు వసతులు కలిగిన ఆసుపత్రులకు ఇచ్చే కాయకల్ప అవార్డు చర్ల ఆసుపత్రికి ఇవ్వడం పట్ల భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు. జిల్లా కలెక్టర్ వి జితే ష్ పాటిల్. ఐటీడీఏ పీవో. బి రాహుల్ హర్షం వ్యక్తం చేశారు. నూతన ఆసుపత్రి అయినప్పటికీ సిబ్బంది పట్టుదలతో దలతో పనిచేసినందుకు డిసిహెచ్ఎస్ రవిబాబు భద్రాచలం ఏరియా వైద్యశాల సూపర్ డెంట్ రామకృష్ణ సూచనలతో ప్రత్యేకంగా నియమించబడ్డ హెడ్ నర్స్ రాజ్యలక్ష్మి అసెస్మెంట్ కు సంబంధించిన ఏర్పాట్లు సూచించారని ఈ అవార్డు రావడం చారిత్రాత్మిక ఘట్టమని అవార్డుతో ఆసుపత్రి మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు ఆసుపత్రి సిబ్బంది మరింత ఉత్సాహంతో పనిచేసి రాష్ట్ర అవార్డు సాధించడానికి సిబ్బంది పనిచేస్తుందని డి సి హెచ్ ఎస్ రవిబాబు సిబ్బంది పనితీరును అభినందించారు

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

పాలేరు, జులై 11 ( నిజం చెపుతాం న్యూస్ ) 11-07-2025న ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లో లబ్ధిదారులతో కలిసి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సోంతింటి కలను కాంగ్రెస్ సర్కార్ నెరవేర్చుతుందన్నారు. లబ్ధిదారులకు విడతల వారీగా రూ.5లక్షల సాయం అందనుందన్నారు. ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు, బుల్లేట్ బాబు, మేడేపల్లి, ముదిగొండ సోసైటీ చైర్మన్ లు సామినేని వెంకటయ్య, తూపాకుల యలగోండస్వామి, కందిమళ్ళ వీరబాబు, పసుపులేటి దేవేందర్,



బిచ్చాల భిక్షం, యల్లయ్య, గుడిపూడి బుచ్చయ్య, ఝూన్సీ, పుల్లారెడ్డి, చెరుకుపల్లి రాంబాబు, ఉసికల రమేష్, జెట్టివినోద్, దోంతగాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటు పడాలి

**- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి**

హుజూర్ నగర్ జులై 11 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డిహుజూర్ నగర్ లో మున్సిపల్ కార్యాలయం కమీషనర్ శ్రీనివాసరెడ్డి మరియు సిబ్బంది ఆధ్వర్యంలో స్థానిక రంగస్థల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దొంతగాని సత్యనారాయణ కళా బృందంతో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ నృత్య నాటిక మరియు కళారూపాలు పట్టణంలో ప్రదర్శించారు. ఈ కళా ప్రదర్శనలో ప్లాస్టిక్ వాడటం వల్ల జరిగే అనర్థాలు మరియు చెత్త పై అవగాహన కల్పిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించేలా కళాకారులు అద్భుత ప్రదర్శన చేశారు.స్థానిక కళాకారులు దొంతగాని సత్యనారాయణ యమధర్మరాజుగా జొన్నలగడ్డ గోవిందు చిత్రగుప్తునిగా,భద్రాచలం పాపిగా,ములకలపల్లి శ్రీను యమ భటునిగా ప్రదర్శించిన నాటిక ప్రదర్శన ప్రజలను ఆకట్టుకుంది.డాన్స్ మాస్టర్ కస్తాల వీరబాబు, మణిదీప్, శ్వేత మరియు బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన కళా రూపాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా కమీషనర్



శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలు,వ్యాపారస్తులు ప్లాస్టిక్ వాడకుండా ఉంటే పర్యావరణాన్ని పరీక్షించిన వారం అవుతామన్నారు.భూమి మీదప్లాస్టిక్ వస్తువుల వల్ల చాలా అనర్థాలు వాటిల్లే ప్రమాదం ఉందని మన భవిష్యత్తు తరాలు బాగుండాలి అంటే ప్రజలందరూ ప్లాస్టిక్ ను వాడకుండా నిషేధించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా చెత్త పై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు.స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి మిర్యాలగూడ రోడ్డు మీదుగా పి ఎస్ ఆర్ ఎవరిక సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.

# ఇందిరా మహిళా శక్తి పథకంపై సాంస్కృతిక సారధుల ఆటపాట

పాలేరు, జులై 11 (నిజం చెపుతాం న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, ఖమ్మం జిల్లా కలెక్టర్ సారధ్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ఇందిరా మహిళా శక్తి పథకంపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కళాజాత కార్యక్రమం జిల్లాలోని ముదిగొండ మండలం సువర్ణాపురం గ్రామంలో నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు స్వయం శక్తి సంఘాలుగా ఎదిగి మహిళా సాధికారతను పెంపొందించాలనే భావనతో మహిళలకు ఈ పథకం ద్వారా వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సులను, ఇసుక ర్యాంపులను, పెట్రోలు బంకులను స్వయం సహాయక సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా ఎదగటం కోసం



రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాలుగా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగింది. మహిళలు సమాజంలో ఎక్కడ ఆర్థికంగా ఎదుగుతారో అక్కడ గౌరవంగా తల ఎత్తుకొని బ్రతకటానికి వీలుంటుందని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తమ ఆటపాట మాట ద్వారా మహిళలను చైతన్య పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సారధి కళాకారులు నలగాటి సుధాకర్ రావు, పరకాల అజయ్, పీడియాల లక్ష్మణ్, కొమ్ము రమేష్, మాచర్ల కృష్ణ, కొండ్రు జ్యోతి అదేవిధంగా మండల సమాఖ్య సమాఖ్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ కల్పన, కమ్యూనిటీ కోఆర్డినేటర్ హరికృష్ణ, గ్రామ దీపిక ఉమ, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు సరిత, కమిటీ సభ్యులు, గ్రామ సమాఖ్య ఆర్జీబి సంఘ సభ్యులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ బీసీ కార్పొరేషన్ సంబరాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూలై 11 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయడం ఓ చారిత్రకమైన విషయమని బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూత శ్రీనివాస్ గౌడ్ తో గరిక సుధాకర్ మరియు బిసి నాయకులు సంబరాలు చేసుకున్నారు,



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో మొదటి కాంప్లెక్స్ సమావేశము

### - ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఆధ్వర్యంలో



నేరేడుచర్ల, జులై 11(నిజం చెపుతాం న్యూస్) నేరేడుచర్ల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నతపాఠశాలలోశుక్రవారం సూర్యాపేట జిల్లాకలెక్టర్ ఆదేశానుసారము ఆగస్టు 15 వరకు విద్యార్థులకు చదవడంలో రాయడంలో సామర్థ్యత కలిగిఉండాలనే 45 రోజుల కార్యక్రమానికి అనుగుణంగా సమావేశంలో సమీక్ష చర్చ జరిగింది ఇటు సమావేశంలోనే నేరేడుచర్ల కాంప్లెక్స్ పరిధి పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య అధికంగా పెరిగినటువంటి పాఠశాల ప్రధానోపాధ్యాయులను సన్మానించడం జరిగింది జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు అభ్యసన సామర్థ్యాలు చదవడం చేతివ్రాత సామర్థ్యాలు అభివృద్ధికి తోడ్పడు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు నేతృత్వంలో సమావేశాల పరిశీలకులు ఎంఈఓ గరిడేపల్లి పానుగోతు చత్రు నాయక్ నేరేడుచర్ల మండలం విద్యాధికారి పుట్లూరు సత్యనారాయణ రెడ్డి చేతులమీదుగా విద్యార్థులకు తెలుగు ఆంగ్లము హిందీ చేతి వ్రాతకాపీలను పంపిణీ చేశారు కార్యక్రమంలోమండల రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించినటువంటి ఆర్ శ్రీనయ్య పి శ్రీధర్ బి కృష్ణారెడ్డి నేరేడుచర్ల కాంప్లెక్స్ పరిధిలో ఉన్నటువంటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# కేటీఆర్ ని కలిసిన పాపిరెడ్డి కాలనీ ముదిరాజ్ సంఘం ప్రెసిడెంట్ సాయి నందన్ ముదిరాజ్...



శేరిలింగంపల్లి, జులై 11 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - సాయి నందన్ ముదిరాజ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి లోని సమస్యలు బస్తీ సమస్యలు సంఘం యొక్క ఆశయాలు సంఘం యొక్క పూర్తి మద్దతు బిఆర్ఎస్ పార్టీకి ఉంటుందని సాయి నందన్ ముదిరాజ్ కేటీఆర్ తో చెప్పడం జరిగింది ఈ విధంగా కేటీఆర్ మాట్లాడుతూ ఈసారి యువతకు మంచి అవకాశాలు ఉంటాయి పార్టీ కోసం కష్టపడేవాళ్లకు మంచి అవకాశాలు ఉంటాయి పార్టీ జెండాను గట్టిగా ఉన్న వాళ్లందరికీ అవకాశాలుంటాయి ఏ విధమైన హెల్ప్ కావాలన్నా నంది నగర్ కి రావాలని సూచించారు రానున్న ఎలక్షన్ లో పోస్టుల పరంగా గాని డివిజన్ పరంగా గాని ముఖ్య కార్యకర్తలతో సమావేశమై మంచి పోస్టులు ఇస్తాం కష్టపడిన వాళ్లకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు.

# ఉప్పల్లో బోనాలు నిర్వహించే ప్రతి ఆలయం ప్రత్యేక ఏర్పాట్లు..

### - ఉప్పల్ లో బోనాల చెక్కులను పంపిణీ చేసిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జులై 11 (నిజం చెపుతాం) ఉప్పల్లో బోనాలు చేసే ప్రతి ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లను చేయనున్నట్లుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో బోనాలే ఇక్కడ ప్రజలకు ప్రాణాలని అభివర్ణించారు. ఉప్పల్ డివిజన్ లోని ఆలయాల నిర్వాహకులకు వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి బోనాల చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారుఇంకా చెక్కులు రాని ఆలయాల నిర్వాహకులు వివరాలను తన దృష్టికి తేవాలని సూచించారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లి చెక్కులు మంజూరు చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా డివిజన్ లోని ఉప్పల్ పోచమ్మ దేవాలయం, బంగారు మైసమ్మ దేవాలయం న్యూ శాంతి నగర్, ఉప్పల్ ఈదమ్మ దేవాలయం, పోచమ్మ దేవాలయం పద్మావతి కాలనీ, ఉప్పలమ్మ దేవాలయం గాంధీ నగర్, నల్లపోచమ్మ దేవాలయం గాంధీ నగర్, పోచమ్మ దేవాలయం మల్ల బస్తీ భారత్ నగర్, ఎల్లమ్మ దేవాలయం ఉప్పల్ హిల్స్, ఇష్ట ఐశ్వర్య ఉప్పలమ్మ తల్లి దేవాలయం ఉప్పల్ మెయిన్ రోడ్, బోపాన్ చెరువు కట్ట మైసమ్మ దేవాలయం ఉప్పల్ బగాయత్, బంగారు మైసమ్మ తల్లి శ్రీనగర్ కాలనీ, భూలక్ష్మి దేవాలయం న్యూ భారత్ నగర్, బంగారు మైసమ్మ దేవాలయం కావేరి నగర్, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఉప్పల్ వెజిటేబుల్ మార్కెట్, తదితర ఆలయాల నిర్వాహకులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో బకారం లక్ష్మణ్,బీకుమల్లా అంజయ్య గుప్తా,ఈగ ఆంజనేయులు, మందుముల జగన్ రెడ్డి,తుమ్మల దేవి రెడ్డి,సల్లా ప్రభాకర్ రెడ్డి,గండు భాస్కర్ రెడ్డి,గుమిడెల్లి నర్సింగ్ రావు,శ్రీనివాస్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,తుమ్మల దేవేందర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన పేదలకు ఇండ్లను మంజూరు చేయాలి

### - యల్క సోమయ్య గౌడ్.



హుజూర్ నగర్ జులై 11 నిజం చెపుతాం న్యూస్హుజూర్నగర్ పట్టణంలో కోటి ఆశలతో ఎదురుచూస్తున్న అర్హులైన నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలని ఫణిగిరి గుట్ట ఆదర్శ కాలనీ ఇళ్ళ సాధన కమిటీ అధ్యక్షులు యల్క సోమయ్య గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సాధన కమిటీ బృందం గుట్ట వద్ద నిర్మిస్తున్న ఇళ్లను పరిశీలించిన అనంతరం సోమయ్య గౌడ్ మాట్లాడుతూ హుజూర్నగర్ పట్టణ పేదల సొంతింటి నెరవేర్చాలనే ఒక గొప్ప సంకల్పంతో రాష్ట్ర నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి రామస్వామి గుట్ట వద్ద 2160 ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టారని వారి సంకల్పం నెరవేరెందుకు పట్టణంలోని అర్హుల గుర్తించాలని పారదర్శకంగా పంపిణీ ఉండాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి మందడి విశాల సభ్యులు ఉప్పతల్లా గోవింద్ షేక్ రహీం నందిపాటి సైదులు నగరికంటి అంజయ్య షేక్ అక్బర్ చల్లా జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అధిక జనాభా అనర్థాలకు మూలం..

### - మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్




హుజూర్ నగర్ జులై 11 నిజం చెపుతాం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది లింగగిరి గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ అధిక జనాభా అనర్ధాలకు మూలమన్నారు. జనాభా వృద్ధి వలన ఆర్థిక అసమానతలు నిరుద్యోగంపెరిగి ఆహార కొరత ఏర్పడతాయన్నారు. కుటుంబ నియంత్రణ అనేది జనాభా నియంత్రణ మాత్రమే కాదని మహిళల ఆరోగ్యంతో పాటు దంపతులు తమ జీవితాల్లో సంతోషంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా.. ఆరోగ్యంగా గడపడానికి అవసరమైన స్వేచ్ఛ ఇస్తుందనీకుటుంబ ఆదాయంపై ఒత్తిడి తగ్గుతుందనీ ,జనన, మరాల రేట్ మరియు గర్భిణీ మృతులు తగ్గుతారు. పిల్లలు ఆరోగ్యంగా పెరగ గలిగే పరిస్థితి ఉంటుంది. ఇవన్నీ సాధించాలంటే కుటుంబ నియంత్రణ ఉండాల్సిందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్లు నూర్జహాన్ బేగం, నర్సింగ్ ఆఫీసర్ రత్నమేరీ సూపర్వైజర్ పద్మ, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్ ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు తాగి ఆసుపత్రిలో చేరిన వారిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి





సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 11(నిజం చెపుతాం) నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన పలువురు హైదరాబాదులో కూలి పనులకు వెళ్లి జీవనం సాగిస్తుండగా హైదరాబాదులో కల్తీకల్లు తాగి కల్హేర్ మండలం రాపర్తి గ్రామానికి చెందిన పోచవ్వ, నారాయణఖేడ్ మండలం సంజీవనరావుపేట్ గ్రామానికి చెందిన యాదమ్మ, నిజాంపేట్ మండలం ర్యాలమడుగు గ్రామానికి చెందిన రాములు అనారోగ్యానికి గురై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డిమాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఈ ప్రభుత్వం మాటలు చెప్పడం తప్ప చేతలు చేతకాని ప్రభుత్వం మేము అధికారంలోకి రాగానే మద్యాన్ని, సారాని, కళ్ళుని నిర్మూలిస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత వీరి అండతోనే కల్తీ కల్లును కల్తీ సారాను తయారుచేసి దానిలో డ్రగ్స్ వాడడం వలన ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కళ్ళు తెలిసి వీటిని నిర్మూలించి తగిన చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.మాజీ ఎమ్మెల్యే గారితో పాటు కృష్ణమూర్తి, ఆంజనేయులు, సతీష్, పురుషోత్తం, అనిల్, మహేందర్ తదితరులు ఉన్నారు.

# . బిఎల్ ఓ సర్వేల నుండి అంగన్వాడీ టీచర్ లను మినహాయించాలి



తలమడుగు జులై 11( నిజం చెపుతాం ప్రతినిధి ) : బిఎల్ ఓ సర్వేల నుండి అంగన్వాడీ టీచర్స్ లకు మినహాయింపు ఇవ్వాలని శుక్రవారం తలమడుగు మండల రెవెన్యూ సూపరిండెంట్ కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న మాట్లాడుతూ అంగన్వాడీ లకు బియల్ ఓ సర్వేలు మినహించాలని ఇప్పటికే వారికీ ఐసీడీస్ పరిధిలో ఉన్న పనులు చాలని కేవలం అంగన్వాడీ కి సంబందించిన పనులు మాత్రమే చేయించాలని అన్నారు వాస్తవానికి బియల్ఓ సర్వేలు అంగన్వాడీ టీచర్ల వారి పరిధి కాదని అలాగే గ్రామాలలో చదువుకున్న ఉన్న నిరుద్యోగులు చాలా మంది ఉన్నారు వారిని గుర్తించి ఇటువంటి సర్వేలు చేయించాలని దీని వల్ల నిరుద్యుగులకు ఉపాధి కల్పించినట్టు కూడా ఉంటుంది అని ఎప్పటికైనా అధికారులు అంగన్వాడీ టీచర్ లకు బిఎల్ ఓ ఇతర సర్వే లాంటి పనిభారం లేకుండా చూడాలి అని తెలియ జేశారు ఈ కార్యక్రమం లో కళావతి భాగ్యవతి రాధ అశ్విని కొత్మ బాయ్ తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల్ మినీ శిల్పరామం - తెమాటిక్ ఎక్సహిభిషన్ 12 నుండి 21వరకు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జులై 11 (నిజం చెపుతాం) ఉప్పల్ మినీ శిల్పారామం లో నేటి నుండి న 21%ర్% తేదీ వరకు హస్తకళల థీమాటిక్ ఎక్సిబిషన్ ప్రారంభం అవుతున్నది. ఈ ఎక్సిబిషన్ , అభివృద్ధి కమిషనర్ ( హస్తకళలు), మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్ , గోవెర్నమెంట్ అఫ్ ఇండియా వారి ఆర్థిక సహకారంతో, ఆంధ్ర ప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ , హైదరాబాద్ వారిచే నిర్వహించబడుతుంది. ఈ ఎక్సిబిషన్ 10 రోజులు అనగా జులై 21 వ తారీకు వరకు జరుగును. ఈ ఎక్సిబిషన్ లో వివిధరకములైన హస్త కళలు అనగా కొండపల్లి బొమ్మలు , నరసాపురం లేసు, చేర్యాల పెయింటింగ్స్, సవర పెయింటింగ్స్, లక్క బొమ్మలు, పామ్ లీఫ్ క్రాఫ్ట్, బోబిన్ లేస్ మొదలగు హస్త కళల ప్రదర్శన అమ్మకం కలదు. దాదాపుగా 50 మంది హస్తకళాకారులతో నిర్వహించబడనుండి. ప్రతి రోజు సందర్శకులకు సంక్కృతిక కార్యక్రమాలనుc ఏర్పాటు చేయడం జరిగాయి. 12%ష్ట్ర% జులై పావని శ్రీలత, 13%ష్ట్ర% జులై చంద్రశేఖర్,14%ష్ట్ర% జులై పావని మఠం, 15%ష్ట్ర% జులై విజయదత్తా , 16%ష్ట్ర% జులై శ్రీవల్లి రావు,17%ష్ట్ర% జులై మధుసూదన్, 18%ష్ట్ర% జులై జంట. డాక్టర్ పేరిందేవి నందిని , 19%ష్ట్ర% జులై అడపా భరణి, 20%ష్ట్ర% జులై నివేదిత వంగాల, 21%ర్% జులై వర్షిణి ఆరజా గురువుల శిష్య బృందం చే కూచిపూడి మరియు భరతనాట్య ప్రదర్శనలు ఉంటాయి.

# వన మహోత్సవంలో మొక్కలు నాటి సంరక్షించాలి

### -కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.




శేరిలింగంపల్లి, జులై 11 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - పర్యావరణ పరిరక్షణకు ప్రతీఒక్కరు కృషి చేయాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. వన మహోత్సవంలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ లోని శిల్పా గార్డెన్స్ లో శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమీషనర్ ప్రశాంతితో, చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ శషిరేఖతో, యూబీడి అధికారులతో, స్థానిక అసోసియేషన్ సభ్యులతో కలిసి కార్పొరేటర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి శిల్పా గార్డెన్స్ లోని గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్లకార్డులతో ర్యాలీ చేపట్టారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతిఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంచేలా ప్రోత్సహిస్తూ ఈ వనమహోత్సవాన్ని చేపడుతున్నామని అన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బయో డైవరసిటీ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ అమృత, మేనేజర్ యూసుఫ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, యూబీడి సూపెర్వైసోర్ గోపాల్, శిల్పా గార్డెన్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ హరి కుమార్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గోపాల్, ట్రెజరర్ గణేష్, జాయింట్ సెక్రటరీ సురేంద్ర, మెంబర్స్ రామ్ కిషోర్, సురేష్, యూ.ర్ రావు, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# హిందుస్థాన్ యూనీలీవర్ సీఈవోగా ప్రియా నాయర్..

ప్రియా నాయర్.. ఇప్పుడీ పేరు వ్యాపార ప్రపంచంలో మార్మోగుతోంది. హిందూస్థాన్ యూనీలీవర్ (హెచ్యూఎల్) తదుపరి సీఈవోగా, ఎండీగా ఆమె పేరును ప్రకటించడమే ఇందుకు కారణం. కంపెనీ 92 ఏళ్ల చరిత్రలో ఓ మహిళ సీఈవో కావడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో ప్రియా నాయర్ ఎవరన్న ఉత్సుకత మొదలైంది. హెచ్యూఎల్కు ప్రస్తుతం సీఈవోగా ఉన్న రోహిత్ జావా పదవీకాలం ఈ నెల 31తో ముగుస్తుంది. ఆగస్టు 1న ప్రియా నాయర్ బాధ్యతలు చేపడతారు.

# డోర్లి పాఠశాలను సందర్శించిన మాజీ జడ్పీటీసీ



శిథిలావస్థలో ఉండి స్లాబ్ పెచ్చులుడిన డోర్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ను శుక్రవారం మండల మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి సందర్శించారు పాఠశాల స్థితిగతుల గురించి ఉపాధ్యాయులు అడిగి తెలుసుకున్నారు ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు స్లాబ్ పెచ్చులుడిన దానిని పరిశీలించి విద్యార్థుల కు ఎటువంటి అపాయం లేకుండా తప్పించుకున్నారు లేని పక్షం లో పెద్ద ప్రమాదం జరిగి ఉండేదాని ఈ విషయమై జిల్లా కలెక్టర్ ను కలసి పాఠశాల పరిస్థితి మీద అలాగే నూతన పాఠశాల ను మంజూరు చేసే విధంగా చూడాలని కోరడం అయినది అని కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించడం జరిగింది అని తెలిపారు వీరి వెంట ఉపాధ్యాయులు రవీందర్ మాజీ జడ్పీటీసీ బాబన్న మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్ గ్రామస్తులు నర్సింగ్ బాబు తదితరులు ఉన్నారు

# క్యాబినెట్ నిర్ణయానికి స్వాగతిస్తున్నాం..

## - బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూలై 11(నిజం చెపుతాం)హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో,స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి,మార్గం సుగమం చేయడానికి మొదటి చర్యగా ఆర్డినెన్స్ జారీ చేయాలని నిర్ణయించటాన్ని స్వాగతిస్తున్నామని,బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి,జిల్లా కమిటీ సభ్యులు ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట,జూలై 11(నిజంచెపుతాం) స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించడం మంత్రివర్గ నిర్ణయాన్ని హర్షిస్తూ,శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మంగ సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు బిక్షపతి, సీనియర్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.




# గుత్తి కోయలను సామాజికంగా.. విద్యాపరంగా ఆదుకోవాలి..

## - ట్రై కార్ చైర్మన్ డా.. తేజ వత్ విన్నపం..



చర్ల జూలై 11 (నిజం చెపుతాం) ఏజెన్సీ అటవీ ప్రాంతం గొత్తికోయలను సామాజికంగా విద్యాపరంగా ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ట్రైకార్ చైర్మన్ డాక్టర్ తేజ వత్ ను శుక్రవారం భద్రాచలం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోరా పెద్దిరెడ్డి కలసి సమస్యలపై హైదరాబాదు మాసబ్ ట్యాంక్ లో దామోదర్ సంజీవయ్య భవన్లో ఆయనను కలిసి సమస్యలపై విన్నవించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతానికి ప్రత్యేక ట్రై కార్ యూనిట్లు మంజూరు చేయాలని దట్టమైన అటవీ ప్రాంతంలో నివసించి గుత్తి కోయ పిల్లల చదువుల కోసం కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసే విధంగా ఐటిడిఏ పిఓ. స్థానిక తహసిల్దార్లకు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పించి వారి పిల్లలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు

# పేదవారి కళను నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం





## - మంత్రి ధనసరి సీతక్క.

ఏటూరునాగారం(ములుగు) జులై11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క. అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నిర్మాణం పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేల అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, ఎంపిడిఓ రామకృష్ణ, ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటి సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థాయిని మించి విమర్శించడం సరికాదు బీర్ల ఐలయ్య : శగార్ల పరమేష్ యాదవ్.



తుర్కపల్లి, జులై 11(నిజం చెపుతాం) : స్థాయిని మించి విమర్శించడం సరికాదు అని బి ఆర్ ఎస్ పార్టీ జెనరల్ సెక్రటరీ శగార్ల పరమేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండలం కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో వారు మాట్లాడుతూ స్థాయిని మించి మాట్లాడటం సరికాదని..గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేయడంతో అక్కడ భూముల రేట్లు భారీ ఎత్తున పెరగడంతో భూముల బ్రోకర్ దందా చేసి,కబ్జాలు చేసి... ఈ స్థాయికి వచ్చావని మర్చిపోయావా ?. అని ప్రశ్నించారు.మీరు ఇలాగే మితిమీరి మాట్లాడితే నిన్ను ఈ ఆలేరు ప్రజలు,బిఆర్ఎస్ కార్యకర్తలు ఈ ఆలేరులో ఎక్కడ తిరగనివ్వరు అని అన్నారు.అధికారంలోకి వచ్చేదాకా పేదలకు ఇదిచేస్తా అదిచేస్తా అని చెప్పి భూములు కబ్జాలు చేసుకుంటూ పెద్ద పెద్ద కార్లు కొనడం...పెద్ద బంగ్లాలు కొంటూ నీ వ్యక్తిగత ఆస్తులు పెంచుకోవడం తప్ప ఆలేరు ప్రజలకు మీరు చేసింది ఏమీ లేదు అని అన్నారు.అలాగే బీసీ బిడ్డను అని చెప్పుకునే నీవు మోట కొండూరుకు చెందిన మీ పార్టీ సీనియర్ నాయకులు సిరబోయిన మల్లేష్ యాదవ్ ను నువ్వు చేసే అక్రమాలకు అడ్డుగావస్తున్నాడని నీ చెంచాలతో బెదిరించడం ఆయన ఒక పెద్ద కారు కొనుక్కుంటే ఓర్వని నీవు బీసీ బిడ్డను అని చెప్పుకునేందుకు సిగ్గుండాలి అని అన్నారు.ఇంకోసారి బిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను గాని...మీరూ గాని మీ కాంగ్రెస్ కార్యకర్తలు గాని నోటికొచ్చినట్లు మాట్లాడితే ఎక్కడికక్కడే అడ్డుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్య రవీందర్,హరినాయక్,మాజీ ఎంపిటిసి రాజేష్ నాయక్,ఆలేరు సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్,భాస్కర్ నాయక్, మాజీ సర్పంచ్ మల్లప్ప,సురేష్ నాయక్,కనకరాజు లచ్చిరాం,వంకరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన శాఖ పెద్దపల్లి జిల్లాలో..ఉద్యాన పంటలు,ఆయిల్ ఫామ్ పంటను సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలి..





రామగుండం జూలై 11, (నిజం న్యూస్) ఉద్యాన శాఖ పెద్దపల్లి జిల్లాలో ఉద్యాన పంటలు మరియు ఆయిల్ పామ్ పంటను సాగు దిశగా,రైతులను ప్రోత్సహించాలని డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ నుండి,జిల్లా ప్రత్యేక అధికారి టి.శేఖర్ డి డి హెచ్ పెద్దపల్లి జిల్లాలో రెండవ రోజు పర్యటన లో భాగంగా..మంథని నియోజకవర్గంలోని కమాన్పూర్ మరియు ముత్తారం మండలంలో గుండారము,అడవి శ్రీరాంపూర్,ముత్తారం, ఓడేడు గ్రామాలలో ఉద్యాన పంటలైన టమాట,వంకాయ, బెండ,తీగజాతి కూరగాయలైన సొరకాయ,బీరకాయ మరియు ఆయిల్ పామ్ పంటలను క్షేత్ర పరిశీలన చేయడం జరిగింది.ఇందులో భాగంగా ఆయిల్ పామ్ పంటను రైతులు పెద్ద ఎత్తున సాగు చేయాలని ప్రభుత్వం అందించే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని వివరించడం జరిగింది.ఆయిల్ పామ్ పంటలో అంతర పంటగా కూరగాయలు మరియు పూల తోటలను సాగు చేసి అదనపు ఆదాయం పొందాలని సూచించడం జరిగింది.అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని మూడు సంవత్సరాల కిందట నాటిన కళ్యాణపు రాయమల్లు మరియు నంసాని సమ్మయ్య ఆయిల్ పామ్ తోటలు గెలలు కోతకి రావడం జరిగింది కావున తోటలను కూడా పరిశీలించడం జరిగింది. కమాన్పూర్ మండలంలోని గుర్రాల రాజయ్య గరిగంటి రాజేష్ మరియు పెండ్యాల ఓదెలు,రవి ఆయిల్ పామ్ పంటలో అంతర పంటగా కూరగాయల పంటలను మరియు శాశ్వత పందిర్ల నిర్మాణం పై సాగు చేసే ఉద్యాన పంటలను కూడా పరిశీలించడం జరిగింది.ఇందులో భాగంగా 2025 -26 సంవత్సరంలో కేటాయించిన పండ్ల తోటలో విస్తీర్ణ పథకం ఎం.ఐ.డి.హెచ్ స్కీం ద్వారా..పండ్లతోటలైన మామిడి,జామ,అరటి, బొప్పాయి,డ్రాగన్ ఫ్రూట్ వంటి పండ్లతోటలు మరియు కూరగాయ పంటలైన టమాట,మిరప, వంకాయ వంటి కూరగాయలను మల్చింగ్ పద్ధతి ద్వారా,50 శాతం రాయితీ,బిందు సేద్య పరికరాల పైన 90 శాతం రాయితీ,జిల్లాలోని సాగు చేసే రైతులకు అందేలా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని సూచించడం జరిగింది.ఇందులో భాగంగా జిల్లా ఉద్యాన మరి పట్టు పరిశ్రమ శాఖ అధికారి సి.జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ...ఆయిల్ ఫామ్ పంటను సాగు చేసినందుకు గాను ఎకరం కి 4,200 రూ.అంతర పంటలకి రాయితీ కల్పించడం జరుగుతుంది.రైతులు అందరూ ఈ వానాకాలంలో ఆయిల్ పాం పంటను సాగు చేయాలని రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారులు ఏ.జ్యోతి , ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ అజయ్,అనిల్,రైతులు రాజేశ్వరరావు, సమ్మయ్య ,దేవేందర్,తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలి




మునుగోడు జులై 11 (నిజం న్యూస్): బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలితెలంగాణ రాష్ట్రంలో దాదాపు 26 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలో దాదాపు 22 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరిలో 90% విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాలలకు దూరంగా నివాసం ఉంటున్న వారు కాబట్టి ప్రతి ప్రభుత్వ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న ప్రతి 30 మందికి ఒక బస్సు ఏర్పాటు చేసి స్కూలుకు తీసుకెళ్లాల్సిందిగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో మునుగోడు మండల తాహసిల్దార్ నరేందర్ కి రెప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టి జేఏసీ జిల్లా నాయకులు లింగయన్, మునుగోడు మండల జేఏసీ నాయకులు బుడిగపాక లింగస్వామి మహారాజ్, కురుపాటి లక్ష్మయ్య, చండూర్ మండల నాయకులు శ్రీశైలం వెంకటేష్, మునుగోడు మండలం నాయకులు కరుణాకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు...

# సింగరేణి వార్డు అసిస్టెంట్ లకు గ్రేడ్ ఈ ప్రమోషన్ లు ఇప్పించండి




రామగుండం జూలై 11,(నిజం న్యూస్)సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ కు వినతి పత్రం ఇచ్చిన వార్డు అసిస్టెంట్ లు.సింగరేణి ఏరియా హాస్పిటల్ లో పని చేస్తున్న వార్డు అసిస్టెంట్ లకు గ్రేడ్ ఈ ప్రమోషన్ లు ఇవ్వాలని కోరుతూ..గురువారం గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ కు వచ్చిన సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ ను వార్డు అసిస్టెంట్ లు మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు.తమకు కోల్ ఇండియాలో ఇచ్చిన విధంగా గ్రేడ్ ఈ ప్రమోషన్ లు ఇవ్వాలని వార్డు అసిస్టెంట్ లు కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ముఖ్య వైద్యాధికారి తగు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో వార్డు అసిస్టెంట్ లు సంతోష్, అనిల్ భాస్కర్,అఫ్సర్ పాషా,విద్యా సాగర్, గోపిక్రిష్ణ,పోచంపల్లి శ్రీనివాస్, కుంవరాం స్వామి, శ్రీకాంత్,అఖిల్,రామలక్ష్మి తదితరులు ఉన్నారు.

# కాలీ బిందెలతో మహిళల నిరసన...

జడ్చర్ల జూలై 11, (నిజం చెపుతాం) నాలుగు రోజులుగా తమకు నీళ్లు రావడం లేదని ఇవాళ జడ్చర్ల మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో ఇవాళ మహిళలు ఖాళీ బిందెలతో గ్రామపంచాయ తీ ముందు నిరసనకు దిగారు. మంచినీరు రావడం లేదని దీం తో తాగునీటి కోసం ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింద ని వాపోయారు. తాగునీరు లేక వంటలు సమయానికి వండ లేక పోతున్నామని, దీంతో పిల్లలను పాఠశాలలకు పంపలేని పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్లు రాకపోతే అధికారులు నాయకులు ఏం చేస్తున్నారని మహిళలు ప్రశ్నిం చారు. కాగా, గ్రామానికి సరఫరా అయ్యే మిషన్ భగీరథ పైపు లైన్ ఈనెల 9న బండమీదిపల్లి వద్ద పగిలి పోయిందని దీంతో గ్రామానికి మిషన్ భగీరథ నీటి సరఫరా ఆగిపోయిందని, మర మ్మతులు జరుగుతున్నాయని త్వరలోనే మంచి నీటి సరఫరా చేస్తామని పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీనారాయణ తెలిపారు.



# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం

మహబూబాబాద్, జులై.11, టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్ (నిజాం న్యూస్ ) ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని 2025 జూలై 11వ తేదీన ప్రజా అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ రవి రాథోడ్, జిల్లా జనరల్ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్ లు సంయుక్తంగా ప్రారంభిఒచిన ర్యాలీ, జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి నుంచి నెహ్రూ సెంటర్ వరకు నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ, జనాభా నియంత్రణ అవసరాన్ని గురించి ప్రజల్లో చైతన్యం పెంచడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చునని తెలిపారు. ప్రతి సంవత్సరం జూలై 11న "ప్రపంచ జనాభా దినోత్సవం" గా జరుపుకుంటున్నామని జనాభా పెరుగుదల – ప్రపంచ సవాళ్లుకు మూలమని పెరిగిపోతున్న జనాభా సమస్య(జనాభా విస్పోటనం ) దాని వల్ల కలిగే నష్టాల గురించి(నిరుద్యోగం, పౌష్టిక ఆహార లోపం, ఆకలి చావులు ) విద్యార్థులకు, యువతకు, ప్రజలకు, సమావేశాల ద్వారా, సమాజాన్ని చైతన్యము చేయడం ద్వారా, ప్రజలను భాగస్వామ్యం చేయడం ద్వారా, జనాభాను స్థిరీకరించడం జరుగుతుందని, అందుకే ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం జూలై 11న ఒక నినాధం ద్వారా ప్రపంచ ప్రజలకు సందేశం ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. కుటుంబ



నిర్వహణ, సురక్షిత మాతృత్వం, ఆరోగ్యపూరిత జీవనశైలిపై వివిధ సందేశాలతో ర్యాలీ కొనసాగింది. జనాభా నియంత్రణపై అవగాహన కల్పించేందుకు పంచాయతీ స్థాయిలో కూడా సమగ్ర కార్యక్రమాలు ఈ నెల 18 వ తేదీ వరకు చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారుజిల్లా జనరల్ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్ మాట్లాడుతూ జనాభాను అరికట్టడం ద్వారా వనరులను సక్రమమైన పద్ధతులలో వినియోగిస్తూ, యువతారానికి ఉద్యోగ, ఉపాధి కల్పిస్తూ, దేశాన్ని అభివృద్ధి పదములో నడుపుటకు ఎంతగానో దోహదం చేస్తుందని పేర్కొంటూ, అర్హులైన దంపతులు బిడ్డకు ,బిడ్డకు మధ్య ఎడం కోసం తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించి, మరొక ఆరోగ్యవంతమైన బిడ్డకు



జన్మనివ్వవచ్చని ఆయన తెలిపారు అనంతరం స్థానిక ఐఎంఏ హాల్ లో జరిగిన సమావేశానికి జిల్లావైద్య ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన జరిగిన సమావేశములో కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో ఉత్తమ సేవలు అంధించిన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి అభినందనలు తెలియచేశారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మినారాయణ, వైద్యాధికారులు, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆశా నోడల్ ఆఫీసర్ సక్కుబాయి, ఆరోగ్య విద్యాభోధకులు కె.వి. రాజు, శారధ, సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, లోక్య, మనోహర, అరుణ్, అనిల్ ఆరోగ్య కార్యకర్తలు. ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నాయిగూడెం వైద్యాధికారి డాక్టర్ అభినవ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



ఏటూరునాగారం(ములుగు)జులై11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రాజన్నపేట సబ్‌సెంటర్ లోని గుట్టల గంగారం గ్రామాన్ని సందర్శించి వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. జ్వర లక్షణాలతో ఉన్న రోగులకు ఆర్ టి డి పరీక్షలు నిర్వహించి,వారికి మందులు పంపిణీ



చేయడం అయినది.అలాగే గృహాల వారీగా సర్వే నిర్వహించి, లార్వా ఉన్న కంటైనర్లను తొలగించాము. ప్రజల్లో జ్వరాల నివారణకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పించాము.ఈ సబ్‌సెంటర్ పరిధిలోని ఆర్ ఎమ్ పి క్లినిక్‌ను కూడా సందర్శించాము. అవసరం లేని యాంటిబయాటిక్స్ మరియు స్టెరాయిడ్స్ వాడకూడదని సూచించి, జ్వర కేసుల గురించి ఎప్పటికప్పుడు తెలియజేయాలనిఆదేశించాము.ఈ వైద్య శిబిరానికి డిపి ఎంవో సంజీవరావు,హెచ్ ఈ సుజాత, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఏ ఎన్ ఎమ్ సబిత మరియు ఆశా వర్కర్లు హాజరయ్యారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలి



**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మరింత వేగంగా చేపట్టాలి**

**- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జూలై 11 నిజం న్యూస్



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం శుక్రవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, విస్తృతంగా పర్యటించారు, మరిపెడ మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణంలోని 9వార్డు లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, హెల్త్ సబ్ సెంటర్స్ లలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల మార్పుల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను అప్రమత్తం చేయాలని అవసరం ఉన్నచోట వైద్య పరీక్షల క్యాంపు నిర్వహించాలని, ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహించాలని సూచించారు, గ్రామపంచాయతీలు మున్సిపల్ పరిధిలో అన్ని గ్రామాలలో పరిశుభ్రత వారోత్సవాలు నిర్వహిస్తూ షెడ్యూలు ప్రకారం సానిటేషన్ నిర్వహించాలని సూచించారు, అన్ని వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్య సమస్యలు రాకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని, ముందస్తుగా తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు, మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ ల వివరాలను పరిశీలించారు, మందుల స్టాక్ వివరాలను తనిఖీ చేశారు, సాధారణ ప్రసవలను ప్రోత్సహించాలని, మాత శిశు సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు, జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతుందని ప్రభుత్వ సూచించిన దశలవారీగా నిర్మాణం పూర్తి అయిన ఇండ్ల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి బిల్లులు త్వరగా పడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు, మరిపెడ పట్టణంలోని తొమ్మిదవ వార్డులో నిర్మాణంలో ఉన్న ఇంటిని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు, మరింత వేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ కృష్ణవేణి, హౌసింగ్ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి- ఎస్ఎఫ్ఐ

**- జిల్లా కేంద్రంలోని బీసీ బాలికల బాలుర ఎస్ఎంఎస్ హాస్టల్స్ పనులు త్వరగా పూర్తి చేయాలి..**

**- పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి..**

**- ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామేర కిరణ్**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూలై 11: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామర కిరణ్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో విద్యారంగ సమస్యలతో సతమతమవుతున్న విద్యార్థుల సమస్యలు పట్టించుకోకపోవడం నిర్లక్ష్యం అన్నారు. దాంతోపాటు గత మూడు సంవత్సరాల నుంచి 8 వేల కోట్ల రూపాయల పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల డిగ్రీ పూర్తి చేసి పై చదువులకు వెళ్లే విద్యార్థులకు అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తక్షణమే బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. కొన్ని కొన్ని పాఠశాలల్లో వందల మంది విద్యార్థులు ఉన్నప్పటికీ ఒకటి రెండు వాష్రూమ్స్ కంటే ఎక్కువ లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. స్థానికంగా జిల్లా కేంద్రంలో ఇంటర్ మరియు డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు ఎస్ఎంఎస్ హాస్టల్స్ సొంతభవనాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే నిర్మాణాల్లో ఉన్న భవనాలను పూర్తిచేయాలని అన్నారు. సమావేశం అనంతరం వారు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బీఈడీ కళాశాల లా కళాశాల ఏర్పాటు చేయాలని అన్నారు. భూపాలపల్లి జిల్లాలో చదువుకోవడానికి అవకాశం ఉన్న హాస్టల్ సౌకర్యం




లేకపోవడం వల్ల విద్యార్థులు గత కొన్ని సంవత్సరాలుగా అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమర్శిల పోరాటాలకు సిద్ధమవుతామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ, జిల్లా కమిటీ సభ్యులు సాగర్, నిర్మల్, అర్జున్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు...

**- స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ %-% కేబినెట్ నిర్ణయంపై హర్షం**

కొత్తగూడ మండల రిపోర్టర్ జూలై 11 (నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర కేబినెట్ ఆమోదించిన నిర్ణయాన్ని పురస్కరించుకుని కొత్తగూడ మండల కాంగ్రెస్ నాయకులు విజయోత్సవాలు నిర్వహించారు. పంచాయతీరాజ్ చట్టం%-%2018లో సవరణ చేస్తూ ఈ మేరకు ఆర్డినెన్స్ మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అధికార వర్గాలు తెలిపాయి.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ




(సీతక్క), బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు నాయకులు పాలాభిషేకం చేశారు. టపాకాయలు కాల్చి ఆనందోత్సవాలు జరిపారు. బీసీలకు న్యాయం చేయడమే కాకుండా వాగ్దానాన్ని నెరవేర్చిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వజ్జ సారయ్య, సుంకరబోయిన మొగిలి యాదవ్, లావణ్య వెంకన్న, బానోత్ విజయ రూప్‌సింగ్, కాడబోయిన జంపయ్య, ఇర్ప రాజేశ్వర్, బొల్లు రమేష్, కర్ర జనార్ధన్ రెడ్డి, మల్లెల రణధీర్, బోయినేని ప్రశాంత్ రెడ్డి, హలవత్ సాలు కి సురేష్, బూర్కా పుష్పలత నరేందర్, నోముల ప్రశాంత్ యాదవ్, వల్లపు రంజిత్, వెలుదండి వేణు, కాయితోజు ఉపేంద్ర చారి, కందుల సందీప్, కే దాసు ప్రసాద్, సిరిగిరి సురేష్, సోలం వెంకన్న, చొప్పరి కుమార్, కర్రోజు బిక్షపతి, దేవర శ్యాంసుందర్, పాకాల స్వామి, తోలేం అనంతరావు, మెకానిక్ కృష్ణ, హంస వెంకట్ నారాయణ, గుంటుక రమేష్, శ్రీను, సంఘీ సంపత్ పాల్గొన్నారు

# ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ల నియామకాలకు ఆహ్వానం స్తుల ఆహ్వానం

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 11(నిజం న్యూస్) ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ నుండి ఏజెన్సీ నియామకాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. కనీసం ఎస్ఎస్‌సీ (%టాజ%) విద్యార్హత కలిగి, 18 సంవత్సరాలు పైబడిన అభ్యర్థులు ఈ అవకాశం కోసం అర్హులు.ఈ ఉద్యోగం ద్వారా అపరిమిత ఆదాయం పొందవచ్చు. అదనంగా, క్లబ్ మెంబర్ అర్హత పొందిన వారికి సంస్థ తరఫున ప్రత్యేక ప్రయోజనాలు అందజేస్తారు. వాటిలో



ముఖ్యమైనవి:ఉచిత హెల్త్ కార్డుజీవిత బీమా సౌకర్యంనియమిత నెలసరి ఆదాయం (మంత్లీ ఇన్కమ్)ఇతర వివరాలు తెలుసుకోవడానికి మరియు దరఖాస్తు చేసుకోడానికి, ఎస్‌బీఐ లైఫ్ డెవలప్మెంట్ మేనేజర్ అయిన ఆర్. శివకోటిను సంప్రదించవచ్చు. మొబైల్ నెంబర్: 96667 51507

# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు





నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ జులై 11(నిజం న్యూస్)భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్‌లి గారి ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో గురు పౌర్ణమిలి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ గురుపౌర్ణమి వేడుక కార్యక్రమంలో పాల్గొని గురువులకు మరియు వేద పండితులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన – భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారులి అనంతరం వారు మాట్లాడుతూ....గురు పౌర్ణమి జ్ఞానం మరియు గురువు యొక్క పాత్రను గుర్తు చేస్తుంది. గురువు లేకుండా జ్ఞాన సముపార్జన సాధ్యం కాదని హిందూ తత్వం చెబుతుంది. "గురుర్ బ్రహ్మ, గురుర్ విష్ణుః, గురుర్ దేవో మహేశ్వరః" అనే శ్లోకం గురువును దైవంతో సమానంగా కొనియాడుతుంది. ఈ రోజు మనలోని అజ్ఞానాన్ని తొలగించి, జ్ఞాన జ్యోతిని వెలిగించే గురువులకు కృతజ్ఞతలు తెలపడానికి ఒక అవకాశంగా భావిస్తారు.గురు పౌర్ణమి కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, అది జ్ఞాన సంప్రదాయాన్ని, గురు–శిష్య బంధాన్ని గౌరవించే మహోత్సవం. ఈ రోజున మనం మన గురువులను స్మరించుకుని, వారి ఉపదేశాలను జీవితంలో ఆచరించడానికి సంకల్పం చేయాలి. గురు పౌర్ణమి మనలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని రగిలించి, జ్ఞాన మార్గంలో నడిపిస్తుంది. అని అన్నారు ఈ కార్యక్రమం లో..... పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి,సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ, పొనుగోటి రవీంద్ర చారి,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రామచందర్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కందికొండ శ్రీనివాస్,సూత్రపు సరిత, పట్టణ ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, కాసుల నాగేంద్రబాబు, ఠాకూర్ విజయ్ సింగ్, కార్యదర్శులు అశోక్, కోశాధికారి తౌటమ్ నిశాంత్, యువమోర్చా నాయకులు తప్పెట్ల సతీష్,అబ్బారబోయిన రాజు మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు





జడ్చర్ల జులై 11 (నిజం చెపుతాం) శుక్రవారం జడ్చర్ల బిజెపి పార్టీ కార్యాలయంలో కేంద్ర హోంశాఖ సహాయక మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ బర్తడే సెలబ్రేషన్ ఘనంగా నిర్వహించడం జరిగింది పాల్గొన్నవారు టౌన్ అధ్యక్షులు అమర్నాథ్ గౌడ్ రూరల్ మండల అధ్యక్షులు యాట రామకృష్ణ జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి మాజీ రూరల్ మండల అధ్యక్షులు రమేష్ జి బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల మహేష్ యాదవ్ గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మోహన్ నాయక్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శి వెంకట్ చిన్న పల్లి శివశంకర్ రెడ్డి పవన్ ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించిన అంబేద్కర్ యువజన సంఘం



ములుగు జిల్లా ప్రతినిధి జూలై 11,(నిజం చెపుతాం) మేర యువ భారత్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించిన అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాదావత్ అశోక్ మాట్లాడుతూదేశ వనరులు సరిపడేలా నిర్వహించుకోవాలంటే.. జనాభా నియంత్రణ కచ్చితంగా అవసరం. జనాభా పెరిగే కొద్దీ జాబ్స్ తగ్గుతాయి. సవాళ్లు పెరుగుతాయి. వనరుల కొరత ఏర్పడుతుంది. ఇతర ఇబ్బందులతో పాటు.. క్రైమ్ రేట్ పెరిగే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే ఈ విషయాలను కంట్రోల్ చేసేందుకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లుకుటుంబం కోసమే కాకుండా.. సమాజం శ్రేయస్సు కోసం కూడా ఫ్యామిలీ ప్లానింగ్‌పై అందరికీ అవగాహన ఉండాలి. ఇది అభివృద్ధికి నాంధి అవుతుంది. ఆర్థికంగానే కాదు.. పర్యావరణ భవిష్యత్‌కి కూడా ఇది మంచిదని అందరూ గుర్తించాలనీ చెప్పడం జరిగింది అనంతరం క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన ప్రిన్సిపల్ అశోక్ ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మామిడి శంకర్ బిక్షపతి రాజు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రవిచంద్ర అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కిషోర్ కుమార్ రవితేజకళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

# గుండంపల్లి లో ఇందిరమ్మ ఇల్లు ముగ్గులు పోసిన లబ్ధిదారులు

**- మంత్రి సీతక్క కు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు.**





కొత్తగూడ మండల రిపోర్టర్ జులై 11(నిజం న్యూస్) మండలంలోని గుండంపల్లి లో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు అర్హులైన వారందరూ నేడు ఇందిరమ్మ ఇల్లు ముగ్గులు పోశారు గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది ఏళ్ల పరిపాలన చేసినప్పటికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని కాలయాపన చేసి ఏ ఒక్కరికి కూడా ఇళ్లు ఇచ్చిన దాఖలు లేవు ఆనాడు కాంగ్రెస్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు ప్రతి గ్రామ గ్రామాన ఇచ్చిన సంగతి విధితమే మళ్లీ మన రేవంత్ రెడ్డి అన్న ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఇంటికి ఐదు లక్షలు లబ్ధిదారునికి ఇస్తూ.. ప్రతి గ్రామ గ్రామాన అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క గారికి , గృహ నిర్మాణ శాఖ %ు% రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి మరియు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీకి ప్రత్యేక ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిభవాని, బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, ఒక్కాకుల రాజు, వద్ది సోమయ్య, బిట్ల నరేష్, ఒక్కాకుల మంజుల, తోట మాధవులు, ఎం వెంకన్న, వి రామ్మూర్తి, బి శ్రీను, పి వెంకన్న పాల్గొన్నారు.

# నగరం పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి





రామగుండం జూలై 11, (నిజం న్యూస్) జిల్లా కలెక్టర్ మరియు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి కోయ శ్రీ హర్షప్రతి డివిజన్ లో వారానికి రెండుసార్లు ఫాగింగ్ చేయాలి.రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ మరియు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం నగరంలో..స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మరియు రామగుండం కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు.నగర కార్పొరేషన్ పురపాలక కార్యాలయంలో.. పారిశుధ్య నిర్వహణ, ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్,రెవెన్యూ వసూళ్ల పై కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. అనంతరం శివాజీ నగర్ మార్కెట్ ఏరియా,కళ్యాణ్ నగర్ విద్యుత్ లైన్ పనులు, ఊర్వసి టాకీస్,సిరి ఫంక్షన్ హాల్ సమీపంలోని అడ్డగుంటపల్లి లో నిర్మాణం అవుతున్న డ్రైయిన్ డి సిల్టింగ్,మార్కండేయ కాలనీ,శాలపల్లి రోడ్డు ప్రాంతాలలో జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు రామగుండం కార్పొరేషన్ ప్రత్యేక అధికారి కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నగరంలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు కృషి చేయాలని ఆదేశించారు. మురుగు కాల్వల డీసిల్టింగ్ రెగ్యులర్ గా చేయాలని అన్నారు . ప్రతి డివిజన్ పరిధిలో వారానికి రెండు సార్లు ఫాగింగ్ చేయాలని, అవసరమైన ఫాగ్గింగ్ యంత్రాలను అదనంగా కొనుగోలు చేయాలని,దోమల నివారణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. శివాజీ నగర్ మార్కెట్ ఏరియా పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని,బయట ఎక్కడ వ్యాపారాలు అమ్మకుండా మార్కెట్ లో మాత్రమే అమ్మేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ఊర్వసి టాకీస్ సమీపంలోని డ్రైయిన్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. అడ్డగుంట పల్లి సిరి ఫంక్షన్ హాల్ వద్ద డ్రైయిన్ డి సిల్టింగ్ పనులు పరిశీలించి వాన కాలంలో..ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.కళ్యాణ్ నగర్ లో విద్యుత్ పనుల తరలింపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మార్కండేయ కాలనీ రోడ్డు వద్ద ఎక్కడ గుంతలు లేకుండా చూడాలని అన్నారు.శాలపల్లి రోడ్డు వద్ద 2 కోట్లతో నిర్మాణం అవుతున్న సిసి రోడ్లు పనులు నాణ్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని మహాత్మ జ్యోతిబాపూలే వసతి గృహాన్ని పరిశీలించి వసతి గృహం లో ఉన్న వసతుల ఏర్పాట్లను పరిశీలించి విద్యార్థులకు ఆధునిక బోధన మరియు నాణ్యమైన భోజనం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో..జిల్లా కలెక్టర్ వెంట డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి,ఎస్ఈ శివానంద్,ఈ.ఈ.రామన్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఊరికి దారేది.. నడి రోడ్డుపైనే సముద్రాన్ని తలపిస్తున్న వర్షపు నీరు..

**- గ్రామ పంచాయతీ అధికారులకు బాధ్యత లేదా?**

ఏటూరునాగారం(ములుగు) జులై11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న కోయగూడా ఎల్లాపూర్ ప్రధాన రహదారి సముద్రాన్ని తలపించేలా నిలిచిన వర్షపు నీరు చోద్యం చూస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది రెండువైపులా ఎవరు ఇంటి ముందు వాళ్ళు మట్టి ఎత్తుగా పోసుకోవడం వలన రోడ్డు లోతుగా ఉండి భారీగా వర్షపు నీరు నిలిచి కనీసం అడుగు పెట్టాలంటే ఇబ్బందిగా,అంత బురద మయంగా మారిందని బటాచారులు ,ద్విచక్ర వాహనదారులు అంటున్నారు.గడిచిన సంవత్సరం లో ఇదే పరిస్థితి నెలకొన్నప్పుడు పోలీసుల సాయంతో జేసీబీని తీసుకొచ్చి ఎత్తు,పల్లాళ్ళు ఉన్నచోట కాలువను తీయించి నీటిని బయటకు పంపించారు. విద్యార్థులు సైతం పాఠశాలకు వెళ్ళేసమయంలో బురద నీటిలో నడవాలంటే ఇబ్బంది పడుతున్నారని, ఇంత జరుగుతున్నా స్పందించని గ్రామ పంచాయతీ వారని గ్రామస్తులు బాధను చెప్పుకుంటున్నారు.తక్షణమే అధికారికంగా గ్రామ పంచాయతీ వాళ్ళు స్పందించి బురద నీటిని తొలగించి రాకపోకలను సజావుగా కొనసాగించాలని కోరుతున్నారు.



# ఆదివాసీ గురుకుల పాఠశాలలకు సామాగ్రిని పంపిణీ చేసిన మంత్రి సీతక్క

ఏటూరునాగారం(ములుగు)జులై11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:శుక్రవారం ఏటూరు నాగారం మండలం చిన్నబోయిన పల్లి గ్రామం లోని చింతలమూరి లో సి ఎస్ ఆర్ మద్దతుతో రాండ్‌స్టాడ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ సహకారంతో దత్తత తీసుకున్న 9 ఆదివాసి గురుకుల పాఠశాలను విద్యా సంవత్సరం 2025-26 లో 260 మంది గిరిజన పిల్లలకు పాఠశాల యూనిఫాంలు, క్లాస్ రూమ్స్ ఫర్నిచర్, ల్యాప్ టాప్ పాఠశాలనుంచలు,ఎడ్యుకేషనల్, స్పోర్ట్స్ మెటీరియల్స్, ట్రంక్ బాక్స్‌లు,ప్రథమ చికిత్స వస్తు సామగ్రి ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో పంపిణీ చేశారు.అంతకు ముందు విద్యార్థులతో కలిసి మంత్రి, కలెక్టర్ భోజనం చేశారు. వన మహోత్సవంలో భాగంగా మంత్రి, కలెక్టర్ తో కలసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ అబ్దుల్ రహమాన్, రాండ్‌స్టాడ్ గ్లోబల్ సంస్థ ప్రతినిధులు అఖిల్ , సయోధ్య, ఎన్ జి ఓ సంతోష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





# నర్సంపేట పట్టణ అభివృద్ధి నిధులు వృథా..! అధికారుల నిర్లక్ష్యంపై కాలనీవాసుల ఆవేదన

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 11(నిజం న్యూస్)బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హయాంలో పట్టణ అభివృద్ధి కోసం మంజూరైన రూ.40 కోట్ల %ఖఛీ%ఖఙూ% నిధులు సద్వినియోగం కాలేదని, సక్రమంగా డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వల్లభ్ నగర్ పోచమ్మ గుడి వెనుక రెండవ వీధిలో సైడ్ డ్రైనేజీ సరిగ్గా లేక మురుగు నీరు సీసీ రోడ్డుపై నిలిచిపోయి, స్థానికులు దుర్వాసనతో, దోమల బారిన పడుతున్నట్లు చెప్పారు. ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేసినా స్పందన లేకపోవడం బాధాకరమని తెలిపారు.ఈ సమస్యను మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం గారికి తెలియజేయగా, వెంటనే స్పందించిన ఆయన మాట్లాడుతూ:"పరిస్థితిని మున్సిపల్ అధికారులకు తెలియజేశాను. త్వరలోనే పరిష్కారం చూపిస్తా.""రోడ్డు పక్కన పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించాం. వర్షాకాలంలో ప్రతి గల్లీలో బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరా."ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ:"మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు పట్టణ అభివృద్ధికి 40 కోట్ల నిధులు తెచ్చారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, వాటిని పూర్తిగా ఉపయోగించకపోవడం దురదృష్టకరం.1వ వార్డు నుండి 9వ వార్డు వరకు మంజూరైన పనులు ఎందుకు ఇప్పటిదాకా ప్రారంభించలేదు?""అవే నిధులతో కొన్ని వార్డుల్లో మాత్రమే పనులు చేయడం ఏంటని ప్రశ్నించారు."అంతేగాక, ప్రజల సమస్యలను గుర్తించి, రాజకీయ కక్షలు లేకుండా అన్ని వార్డుల్లోనూ అభివృద్ధి పనులు తక్షణమే ప్రారంభించాలని కోరారు.





# అమ్మ పేరుతో ఒక మొక్క నాటుదాం!

**వన ప్రేమి డాక్టర్ పులు సం సాంబయ్య**

కొత్తగూడ మండల రిపోర్టర్ జులై 11(నిజం న్యూస్) అమ్మ పేరుతో ఒక మొక్క నాటుదామంటూ గౌరవ భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు పిలుపునిచ్చిన "ఏక్ పేడ్ మాకే నామ్ "అనే ప్రత్యేక ప్రచారం లో భాగంగా ఈ రోజు ఓటాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "ఏక్ పేడ్ మాకే నామ్"కార్యక్రమాన్ని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు గంగా రం మండల విద్యాశాఖధికారిని అలాగే కొత్తగూడ మండల విద్యాశాఖధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ గార్లు పిల్లలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులు మరియు ప్రజలందరు కలిసి చెట్లు పెంచేలా ప్రోత్సాహించేందుకు "అమ్మ పేరుతో ఒక మొక్కను నాటలని "చెట్లు పెంచుటే క్షేమం -చెట్లు నరికితే క్షామం కావున వాతావరణ మార్పులను ఎదురోవడానికి,మన పరిసరాలను పచ్చగా మార్చడానికి, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందించడానికి ఈ చిన్న చర్య దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల స్టాఫ్ మెంబర్స్ అజ్మీరా కోటేశ్వర్, భూక్యా దశరథ్ కుమార్, ఇస్లావత్ రాజు, భూక్యా రమేష్, ధనసరి సుధాకర్, రావుల రమ, పినబోయిన శ్యామల, సీఆర్పీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీల సాంప్రదాయాలు దెబ్బ తినకుండా ఘనంగా ఏర్పాట్లు





**- జాతర సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటాం.మంత్రి సీతక్క**

ఏటూరునాగారం(ములుగు)జులై11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరుగనున్న శ్రీ సమ్మక్క సారలమ్మ మహా మేడారం జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేస్తామని, ఆదివాసి సాంప్రదాయాలు దెబ్బ తినకుండా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్ లతో కలిసి ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారంలోని సమ్మక్క సారలమ్మలను దర్శించుకోగా గిరిజన పూజారులు డోలు వాయిద్యాల మధ్య ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు, జంపన్న గణ కీర్తిలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పే విధంగా చర్యలు తీసుకుంటామని వివరించారు. వేల సంవత్సరాల పాటు నిలిచిపోయేలా సమ్మక్క సారలమ్మ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని, ఇప్పటికే జాతరలో శ్వాశత పనులు జరుగుతుండగా మరో 112 కోట్ల రూపాయలతో సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వానికి అంచనాలు తయారు చేసి నివేదిక సమర్పించడం జరిగిందని అన్నారు. మేడారం మహా జాతరను విజయవంతం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని, జాతరకు కావలసిన నిధులను వెంటనే మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. క్యూ లైన్ విస్తరణ పనులుకొనసాగుతున్నాయని, జాతర విజయవంతానికి జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళికతో సమన్వయంగా ముందుకు సాగాలని సూచించారు. జంపన్న వాగుపై ఇరువైపులా భక్తులు సేద తీరడానికి అహ్లాదకరంగా ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని, గిరిజన పూజారుల సాంప్రదాయానికి విగాధ కలగకుండా పూజార్ల ఆలోచన విధానంతోనే ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఈ ఓ వీరస్వామి, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల పట్టణంలోని ఘనంగా ఆషాడ మాస గోరింటాకు

జూలై 11 (నిజం చెపుతాం ) ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ ఆషాడమాసం పురస్కరించుకొని మైదాకు ప్రకృతిలో ఆరోగ్యమే మహాభాగ్యము మైదాకు ఆకులతో అలాగే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు మైదాకుతో చేతులకు అలంకరించుకున్నారు అలంకరణతో మైదాకుని పెట్టుకొవడం వల్ల రక్త ప్రసరణ మెరుగు తుందని చెబుతున్నారు మైదాకు లో బోలెడు ఔషధ గుణాలు దాగి ఉన్నాయి ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే చర్మ సమస్యలను తగ్గించడంలో ఫంగస్ ఇన్ఫెక్షన్ లను తొలగించడంలో సహాయపడుతుంది అంతేకాకుండా ఆషాడ మాసంలో మహిళలు ఈ సాంప్రదాయాన్ని పాటించడం ఆనందము మహిళలు అందరూ పంచుకున్నారు ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు బాలమణి



గారు కాలనీవాసులు పాల్గొన్నారు

# వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో గోరింటాకు సంబరాలు





చందుర్తి జులై 11(నిజం న్యూస్): చందుర్తి మండలం జోగాపూర్ గ్రామం వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గోరింటాకు సంబరాలు నిర్వహించారు. ఆషాడ మాసంలో గోరింటాకు చేతులకు మరియు పాదాలకు పెట్టుకోవడం మూలంగా సూక్ష్మజీవుల నుండి రక్షించుకోవడం జరుగుతుంది. శరీరంలోని వేడిని తగ్గిస్తుంది మరియు శక్తి సామర్థ్యాన్ని పెంచుతుంది. రక్తప్రసరణను కూడా పెంచుతుంది అని ఆయుర్వేద శాస్త్రాలు చెబుతున్నాయి... పాఠశాల టీచర్స్ దాని ప్రాముఖ్యత గురించి పిల్లలకు వివరిస్తూ గోరింటాకును పిల్లలకు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు...

# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

**-తహశీల్దార్ జి.దశరథ**

వలిగొండ జులై 11(నిజం చెపుతాం)నిబంధనలు అతిక్రమించి అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని మండల తహశీల్దార్ జి దశరథ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వేములకొండ, లోతుకుంట పరిధిలో గల మూసి వాగులు తమ సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనంతరం అక్కడ ఇసుక నింపుతున్న ట్రాక్టర్ యజమానుల వద్ద అనుమతి పత్రాలను పరిశీలించి వారికి పలు సూచనలు చేశారు. ఖచ్చితంగా ట్రాక్టర్లకు అనుమతి పత్రాలు ఉండాలని డ్రైవింగ్ లైసెన్స్ గల డ్రైవర్లు, వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్ కలిగి ఉండాలని ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4.30 గంటలలోపు ఇసుక రవాణా చేయాలని రాత్రి వేళలో అక్రమ ఇసుక రవాణా చేస్తే వాహనాలను సీజ్ చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో ఆయన వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఐలాపురం నాగేష్, ఆయా గ్రామల రెవెన్యూ అధికారులు, గ్రామపంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**- వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు**

పాలేరు, జూలై 11 ( నిజం చెపుతాం న్యూస్ )పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలో పేదలపాలి పెన్నిధి, తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో మంజూరైనా కల్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి తంబూరి దయాకర్ రెడ్డి సూచనలతో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు చేతుల మీదుగా కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, రెవిన్యూ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బచ్చలకూర నాగరాజు, మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, ఐ ఎన్ టి యు సి. మండల అధ్యక్షుడు ఉపేందర్ కుక్కల నరేష్, లబ్ధిదా




# ఆర్థిక సహాయం అందజేత...

వలిగొండ జూలై 11 (నిజం చెపుతాం) మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన కర్రె హరేంద్ర మరణించగా మృతుని యొక్క కుటుంబ సభ్యులకి ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో శుక్రవారం 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామ ప్రముఖులు, కుటుంబ సభ్యులు, ఏజేఆర్ టీం సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆషాడ బోనాలు

వేములవాడ,జులై 11,(నిజం చెపుతాం)శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యం లో ఈ రోజున శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాల కార్యక్రమం నిర్వహించారు ముందుగా ఉద్యోగులు ఆలయంలో కోడె మొక్కు మరియు స్వామి వారికి అభిషేక నిర్వహించిన తరువాత ఉప్పు గడ్డ విధి లోని యూనియన్ ఆఫీస్ నందు బోనం , పుణ్యాఃవచనము, మరియు అర్చకులచే గ్రామ దేవత, శీతల దేవత పూజ చేసి ఊరేగింపు గా వెళ్లిగా శ్రీ బద్దీ పోచమ్మ ఆమ్మవారి కి బోనం సమర్పించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టి ఎన్జీఓ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ఉపాధ్యక్షులు గజ్వేల్లి రమేష్ బాబు, రాష్ట్ర కార్యదర్శిలు ఉపాధ్యాయుల చంద్ర శేఖర్ హోర్మిందర్ సింగ్,రాగి శ్రీనివాస్, కరీంనగర్ టీఎన్జీఓ అధ్యక్షుడు దారం శ్రీనివాస్, కార్యదర్శి సంగెం లక్షన్ రావు గంగారపు రమేష్ ,సిరిసిల్ల జిల్లా టీఎన్జీఓ అధ్యక్షులు ఎల్సాని ప్రవీణ్ కుమార్,కార్యదర్శి సుదర్శన్ శివసాయి ,జగిత్యాల టీఎన్జీఓ అధ్యక్షుడు నాగేందర్ రెడీ ,కార్యదర్శి అమరెందర్ రెడ్డి ,లతో రాజన్న ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు కూరగాయల శ్రీనివాస్ కార్యదర్శి పురాణం వంశీ గౌరవ అధ్యక్షుడు అప్పాల కిషన్ చంద్, ఈ ఈ రాజేష్ ,డీఈ రఘునందన్ ,రాంకిషన్ రావు,ఏఈఓ లు శ్రవణ్ కుమార్, జయకుమారి,బి.శ్రీనివాస్, లతోపాటుగా పర్యవేక్షకులు గోలి శ్రీనివాస్ ,పూజిత, శ్రీరాములు మరియు యాదగిరిగుట్ట ఆలయ



సిబ్బంది పాల్గొన్నారు. బోనాల కార్యక్రమంలో ప్రతాప రామకృష్ణ , చల్మెడ లక్ష్మీ నరసింహ రావు, ఏనుగు మనోహర్ రెడ్డి మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి

ఆత్మకూర్(ఎం) జులై 11( నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామంలో దండు నర్సయ్య లింగరాజుపల్లి గ్రామ భూషి మల్లయ్య ఇటీవల మృతి మరణించారు. వారి కుటుంబాలను పరామర్శించి 5000 వేల రూపాయల చొప్పున వారికి అందజేశారు అలాగే పల్లెర్ల గ్రామ కారోబార్ నోముల స్వామి కూతురు అనారోగ్యంతో భాధపడుతున్న విషయం తెలుసుకొని వారికి 5000 వేల రూపాయలు అందజేసి మందులు కూడా పంపిస్తానని వారికీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు యాస కవిత ఇంద్రరెడ్డి, సింగారం మాజీ ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు కోరే బిక్షపతి, మహిళా విభాగం అధ్యక్షురాలు సోలిపురం అరుణ రెడ్డి,పల్లెర్ల మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి,యూత్ నాయకులు శాంతన్ రాజు, సతీష్, నవీన్ రెడ్డి,నాగరాజు,మల్లిఖార్జున్,అర్జున్, నరేష్,నర్సింగరావు,తదితరులు పాల్గొన్నారు



# క్రీడాకారులకు దుస్తుల పంపిణీ...

జడ్చర్ల జులై 11, (నిజం చెపుతాం) శుక్రవారం డాక్టర్ బి. ఆర్. ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్స్ లో వాలీబాల్ ఆడుతున్నటువంటి యువ క్రీడాకారులకు గొల్లపల్లి ఎక్స్ సర్పంచ్ భారతీయ జనతా పార్టీ స్పోక్స్ పర్సన్ శ్రీ ఎడ్ల బాలవర్ధన్ గౌడ్ , మరియు బి ఆర్ ఎస్ యువ నాయకులు వై జయరాజ్ ఆధ్వర్యంలో 30 మంది వాలీబాల్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు టీ షర్ట్స్ ప్రధానం చేయడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో మధు, జి .వెంకటేష్, ఆనంద్, టైలర్ శీను, సీనియర్ క్రీడాకారుడు పిల్లలొగ్, విజయ్ ప్రసాద్ ఇతర క్రీడాకారులు పాల్గొనడం జరిగినది.



# పూసుగుప్పలో మొబైల్ ఆసుపత్రి ప్రారంభం..





**- ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీ**

చర్ల,జూలై 11,(నిజం చెపుతాం)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో మారుమూల గ్రామమైన పూసుగుప్పలో మొబైల్ ఆసుపత్రి శుక్రవారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు... అనంతరం ఆసుపత్రి పరిసర ప్రాంతంలో మొక్కలు నాటారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత మారుమూల గ్రామంలో ఆసుపత్రిని ఏర్పాటు చెయ్యడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పల్లెల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు.. ఒకప్పుడు నక్సలైట్లకు అడ్డాగా మారిన పూసుగుప్ప నేడు అభివృద్ధికి కేరాఫ్ గా మారిందన్నారు...ఎల్ డబ్ల్యూఈ నిధులు కోటి రూపాయల వ్యయంతో ఈ మొబైల్ ఆసుపత్రిని నిర్మించడం జరిగిందన్నారు. వైద్య సేవలను ప్రతి పేదవాడు అందిపుచ్చుకోవాలని సూచించారు...ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపిడిఓ ఈదయ్య,ఎంపీఓ వలి హజ్రత్, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు......

# బిఎల్ఓలు కీలకపాత్ర పోషించాలి...

**- జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు**



నాగారం జులై 11.నిజం చెపుతాం...బి ఎల్ ఓ లు ఓటర్ జాబితా తయారిలో కీలకపాత్ర పోషించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శుక్రవారం నాగారం మండల కేంద్రం జడ్.పి.హెచ్.ఎస్ లో నిర్వహించిన బూత్ లెవల్ ఆఫీసర్ లకు అవగాహన సదస్సులో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్ జాబితాలో చేర్చాలని, ఇటీవల మరణించిన వారి వివరాలను సుమోటోగా తీసుకొని తొలగించాలని అలాగే ఇప్పటికే ఓటర్ జాబితాలో పేరు ఉన్న వారి పేర్లు, చిరునామా, ఫోటో, జెండర్ మార్పు లాంటివి ఏమైనా ఉంటే వెంటనే సరిచేయాలనీ సూచించారు.తదుపరి బి ఎల్ ఓ లకి ఓటర్ జాబితా పరిశీలిన, దిద్దుబాట్లు, నూతన ఓటర్ నమోదు లాంటి వాటికీ సంబందించిన విధివిధానాలకి అధికారులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ హరి కిషోర్ శర్మ ,అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగుల బస్సు పాస్ మేళా...




హుజూర్ నగర్ జులై 11 నిజం చెపుతాం న్యూస్ అసిస్టెంట్ డిపో మేనేజర్ నాగశ్రీ తో కలిసి ప్రారంభించిన హుజూర్నగర్ పట్టణ దివ్యాంగుల సంక్షేమ సంఘం సలహాదారులు ఆకుల రాము ఈరోజు స్థానిక పాత బస్టాండ్ నందు కోదాడ బస్ డిపో మేనేజర్ ఆదేశానుసారం క్యాంపు నిర్వహించి అర్హులైన దివ్యాంగులకు బస్ పాసులు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా అసిస్టెంట్ డిపో మేనేజర్ నాగశ్రీ మాట్లాడుతూ కోదాడ ఆర్టీసీ బస్ డిపోలో ప్రత్యేక ప్యాకేజీ టూర్ పేరుతో బస్సులు నడుపుతున్నామని మరియు ఆంధ్ర ప్రాంతమైన దాచేపల్లి కి వయా హుజుర్నగర్ మట్టపల్లి మీదుగా ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని ప్రయాణికులు వినియోగించుకోవాలని ఆర్టీసీ అందిస్తున్న సేవలపై ప్రత్యేక కరపత్రాన్ని ముద్రించి ప్రయాణికులకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ పట్టణ దివ్యాంగుల సంక్షేమ సంఘం సలహాదారులు ఆకుల రాము అధ్యక్షులు మన్యం వీరాంజనేయులు నాయకులు అసోజు శీను వల్లెపు రామకృష్ణ ఆర్టీసీ ఆర్టీసీ సిబ్బంది షేక్ అబ్దుల్.మధు తదితర దివ్యాంగ సోదరులు పాల్గొన్నారు

# జాతీయ సదస్సుకు ముస్తాబు అయిన మూన్‌రే ఫార్మసీ సంస్థ



షాద్నగర్ న్యూస్ 11 నిజం చెబుదాంరాయికల్ - షాద్ నగర్ - మూన్‌రే ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ (%వీఖూా%) సంస్థ 2025 జూలై 16 మరియు 17 తేదీలలో తన క్యాంపస్‌లో జాతీయ స్థాయి సదస్సును, "మిప్‌స్కాన్ 2025" పేరిట నిర్వహించనుంది.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు శ్రీ కె. పర్వత్ రెడ్డి సదస్సు ఫ్లయర్ మరియు బ్రోచర్‌ను గర్వంగా ఆవిష్కరించారు. విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధిలో ఇటువంటి సదస్సులు ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు ఈ కార్యక్రమంలో సక్రమంగా పాల్గొనాలని, ఇది వారి విద్యా ప్రయాణానికి మైలురాయి అవుతుందని ఆయన సూచించారు. సదస్సును ఘనవంతంగా నిర్వహించాలని కోరుతూ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సదస్సు ప్రధానంగా క్రింద పేర్కొన్న అంశాలపై దృష్టి పెడుతుంది:ఇన్నోవేషన్ నుండి ప్రభావం వరకు %–% డ్రగ్ రీసెర్చ్, క్లినికల్ ఫార్మసీ మరియు రెగ్యులేటరీ ఎక్సలెన్స్ లో అభివృద్ధి"లిప్రిన్సిపాల్ సందేశం:లి లిడా. బి. రాజ్ కుమార్"ఈ సదస్సు ద్వారా విద్యార్థులకు పరిశోధన, నైపుణ్యం మరియు పరిశ్రమలో అనుసంధానం వంటి ముఖ్యమైన అంశాలపై అవగాహన పెరుగుతుంది. దేశం నలుమూలల నుంచి విద్యార్థులు, పరిశోధకులు పాల్గొంటుండటంతో ఇది నిజంగా ఒక గొప్ప శాస్త్రీయ వేదికగా నిలుస్తుందనీ ఆయన అన్నారు"

# సంస్కృతికి నిలువెత్తు రూపం బోనాలు

**- అర్బన్ ఎమ్మెల్యే**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జులై 11, (నిజం చెపుతాం):- తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు రూపం బోనాలు అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం నగరంలో నిర్వహించిన బోనాల పండుగలో ఆయన పాల్గొన్నారు. సమాజంలో సౌభాగ్యం, శాంతి, సమృద్ధిని కలగజేయాలనే భావనతో గ్రామదేవతకు బోనాలు చెల్లించడం ఆనవాయితీగా వస్తుందన్నారు.

# నిరుపేద ఆడపిల్లల పెండ్లిలకు కళ్యాణ లక్ష్మి అండ



మాడుగుల జూలై 11(నిజం చెపుతాం):నిరుపేద ఆడపిల్లల పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి పథకం ఓ అండ అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఏఎంసీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి, తాజా మాజీ జెడ్పిటిసి గౌరవరం ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గ్యార నరసింహ లుహాఅన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ,కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిల సమక్షంలో శుక్రవారం వాసవి ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో 220 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఆర్డిఓ హనుమంత్ రెడ్డి, తాసిల్దార్ వినయ్ సాగర్, డిప్యూటీ తాసిల్దార్ రాజశేఖర్ రెడ్డి మాడుగుల విజయ డైరీ చైర్మన్ బొజ్జ సాయి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సూదిని కొండల్ రెడ్డి, సూదిని శరత్ రెడ్డి, కాట్ల యాదయ్య గౌడ్, అయినబోని మల్లేష్ యాదవ్, ఉడతల వెంకటయ్య గౌడ్, పలేటి యాదయ్య, కాసా సత్యనారాయణ, దేవరకొండ శ్రీనివాసులు తదితర నాయకులు పాల్గొన్నారు

# ఎంపీ నీ కలిసిన కృష్ణ మూర్తి చారి.



శేరిలింగంపల్లి, జులై 11 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - కాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ను అయన నివాసంలో బీజేపీ సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణ మూర్తి చారి పరామర్శించి ఆరోగ్య బాగోగులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని, ప్రజల ఆశీర్వాదం తో తొందరగానే మళ్ళీ ప్రజా సేవకు రావాలనీ భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు.

# శ్రీ పార్వతి సమేత రామగింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ గా దొడ్డ ఉషారాణి ప్రమాణ స్వీకారం

**- ముఖ్యఅతిధులుగా హాజరైన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**



జూలై 12 నిజం చెపుతాం న్యూస్నానాల లక్ష్మీపురం-వైరావైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో స్వయంభూ శ్రీ పార్వతి సమేతంగా రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు వైరా ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ దొడ్డ పుల్లయ్య సతీమణి శ్రీమతి దొడ్డ ఉషారాణి ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై నూతన పాలక కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం దేవస్థానం ఈఓ ప్రమాణ స్వీకారం చేయించినారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైరా మండలం స్థానాల లక్ష్మీపురం గ్రామంలో కొలువుదీరిన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్గా శ్రీమతి దొడ్డ ఉషారాణి కి అభినందనలు తెలిపి ఈ యొక్క ఆలయం వైరా మండలంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం ఇక్కడ ప్రతి ఏటా తిరునాళ్లు జరుగుతాయి అద్భుతమైన పుణ్యక్షేత్రానికి మరియు పాలకమండలి మొత్తం ఈరోజు ప్రమాణ స్వీకారం చేసినారు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటూ ఈ ప్రాంతం నుంచి ఆనాడు మల్లు అనంత రాములు నాగర్ కర్నూల్ లో ఎంపీగా మల్లు అనంత రాములు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సొంత గ్రామాల్లో ఇలాంటి పుణ్యక్షేత్రం ఉండటం చాలా శుభ పరిణామం నూతనంగా ఎన్నుకోబడ్డ పాలకమండలి ఆలయ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎక్కడా కూడా రాగద్వేషాలకు పోకుండా పరిపాలన అందించాలని మరొక్కసారి వారికి ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ,బొర్రా రాజశేఖర్ వైరా కొణిజర్ల, ఏన్కూరు,జూలురుపాడు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి,వడ్డే నారాయణ,స్వర్ణ నరేంద్ర, మంగీలాల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు,దొడ్డ పుల్లయ్య, నూతి బాబు,మల్లు రామకృష్ణ, గణేష్,పెద్దప్రోలులక్ష్మయ్య , పమ్మి అశోక్,పాలేటి నరసింహారావు,శీలం చంద్రశేఖర్ రెడ్డి,నర్వనేని అశోక్,బిడికె రత్నం,శ్రీరామనేని తిరుపతిరావు నర్వనేని ఆశోకు,నర్వనేని గోపాలరావు, యన్నం వెంకట కోటిరెడ్డి, మట్టూరి వెంకటేశ్వరరావు, మట్టూరి నాగేశ్వరరావు, నాగనబోయన క్రిష్ణ,గద్దె మల్లికార్జునరావు,గోసు రాధాకృష్ణ షేక్ సైదా, తదితరులు పాల్గొన్నారు.

# బసవతారక నగర్ గుడిసె వాసుల పై దాడి...



శేరిలింగంపల్లి, జులై 11 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలి డివిజన్ గౌలిదొడ్డి గ్రామ పరిధిలోని బసవ తారక నగర్ లో గత కొద్దిరోజులుగా గుడిసె వాసులపై ప్రయివేటు వ్యక్తుల దౌర్జన్యం కొనసాగుతుండగా గత అర్ధరాత్రి వందల సంఖ్యలో గుర్తుతెలియని వ్యక్తులు గుడిసె వాసులపై దాడులకు తెగబడ్డారు. రాడ్లు, కర్రలు వచ్చి ఇక్కడ నుండి ఖాళీ చేసి వెళ్తారా లేదా లేదంటే మిమ్మల్ని చంపేస్తామంటూ భయభ్రాంతులకు గురిచేశారు. దుండగులు బెదిరించినట్లు గుడిసె వాసులపై తెలిపారు. ఈ దౌర్జన్యంలో ముత్తు అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా, కొంతమంది మహిళలకు సైతం గాయాలు కావడంతో దాడులకు యత్నించిన కొంతమందిని పట్టుకుని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించినట్టు గుడిసె వాసుల తెలిపారు. గత 40 ఏండ్లుగా పేదలు ఇక్కడే జీవనం కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. గత పది రోజుల క్రితం కొంతమంది వ్యక్తులు అక్కడున్న కుటుంబాలను భయపెట్టి ఖాళీ చేయించగా మరి కొంతమంది వ్యక్తులు అక్కడ నుండి కదిలేది లేదని కూర్చున్నారు. వీరిపై దౌర్జన్యం కొనసాగుతున్నంతో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఇతర ప్రజాసంఘాల నాయకులు బసవతారక నగర్ లో పర్యటించి వారికి మద్దతు తెలిపారు. దీనిని జీర్ణించుకోలేని వ్యక్తులు రెండు రోజులుగా దౌర్జన్యానికి పాల్పడుతున్నారని వారు వాపోయారు. వీటిపై పోలీసు యంత్రాంగం ఇప్పటికైనా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మాడ్గులలో మంత్రులచే అభివృద్ధి పనులకు శంకుస్థాపన





మాడ్గుల జులై 11 (నిజం చెపు తాం):మాడ్గుల మండల కేంద్రానికి జూరైన అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వస్తున్న మంత్రులకు నాయకులు,అధికారులు,ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. మండల కేంద్రానికి మంజూరైన 12 కోట్ల నిధులతో 30 పడకల వైద్యశాల భవనానికి,75 కోట్ల నిధులతో కోనాపూర్ గేట్ నుండి మాడ్గుల వరకు మాడ్గుల నుండి అందుగుల క్రాస్ రోడ్ వరకు పనులు మంజూరు అయినందున మాడ్గుల మండల కేంద్రంలో వైద్యశాల భవనానికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి శంకు స్థాపన చేశారు.అదేవిధంగా ఆమనగల్ మండలంలోని కోనాపూర్ గేటు నుండి మాడ్గుల వరకు, మాడ్గుల నుండి అందుగుల క్రాస్ రోడ్ వరకు జూరైన డబుల్ రోడ్లకు మాడ్గుల మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రి జూపల్లి కృష్ణారావు,మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు.అనంతరం అంబేద్కర్, జ్యోతిరావు పూలే, చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అంతకుముందు దివంగత కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డితో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు.తధానంతరం వాసవి ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చడంతో చేసిన అప్పులను తీర్చుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విడతలవారీగా అమలు చేస్తున్నామని వారు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే బీదల ప్రభుత్వంగా చెప్పుకోవచ్చు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గతంలో భూములు లేని నిరుపేదలకు భూములు పంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మంత్రులు అన్నారు. సమావేశం అనంతరం మండలంలోని 220 మందికి మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు మంత్రుల చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డి,తాహాసిల్దార్ వినయ్ సాగర్,డిప్యూటీ తాహాసిల్దార్ రాజశేఖర్ రెడ్డి, నాయకులు,పొల్యూషన్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్ టిపిసిసి సభ్యులు సూదిని రామిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ బొజ్జ సాయి రెడ్డి,కాంగ్రెస్ యువ నాయకుడు సూదిని శరత్ రెడ్డి,అభ్యుదయ ఫౌండేషన్ చైర్మన్ సూదిని పద్మా రెడ్డి, పెద్ద మాడుగుల శివాలయం చైర్మన్ సూదిని మనోహర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్ గౌడ్, తాజా మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి,తాజా మాజీ ఎంపీపీ పద్మ, సూదిని కొండల్ రెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నేపాక (మిద్దె) రాములు,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గ్యార నరసింహ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అనుబంధ సంఘాలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణకి భూమి పూజలు





### - పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూలై 11(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలోని 35వ వార్డు (ఆర్.బి నగర్)లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర సీఎం ఎనుమల రేవంత్ రెడ్డి,నాయకత్వంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడితే ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలతో పేదవాడికి సొంత ఇల్లు నిర్మాణం చేపిస్తామని చెప్పిన మాట ప్రకారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,వార్డు మాజీ కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం 35వ వార్డులో ఇండ్లు మంజూరైన మాటూరి రేణుఖ,పిట్టల శ్రావణి లబ్ధిదారుల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేసిన పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్,ఎండీ.జహంగీర్,మాటూరి కృష్ణ,పిట్టాలా నర్సింహా,కాంగ్రెస్ పార్టీ నాయకులు కూర శివకుమార్,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ కు సన్మానం

వేములవాడ జులై 11,(నిజం చెపుతాం) మరోమారు ఎన్నికల పట్ల బీసీ సాధికారిత సంఘం సన్మానం.రాష్ట్ర మున్నూరు కాపు పటేల్స్ సంఘం అధ్యక్షులుగా,మరోమారు కొండ దేవయ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఎన్నికైన శుభసంధర్భంగా ఈ రోజు మధ్యాన్నం వేములవాడ బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో బీసీ సాధికారిత సంఘం నేతలు ఘనంగా శాలువాతో సన్మానించారు.పొలాస నరేందర్ బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ,రిజర్వేషన్ల విషయంలో బీసీ వర్గాలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 42 శాతం బీసీ రిజర్వేషన్ల ఆమోదం నిన్నటి కాబినెట్లో నిర్ణయం జరిగిందని,పంచాయతీ రాజ్ చట్ట 2018 సవరణకు త్వరలో ఆర్డినెన్స్ తెచ్చుటకు గాను,ప్రత్యేక అసెంబ్లీని ఏర్పాటు చేసి,అసెంబ్లీలో తీర్మానం చేసి, గవర్నర్ ఆమోదంతో స్థానిక సంస్థలకు 42 శాతం బీసీ రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించుటకు కేబినెట్ తీసుకున్న నిర్ణయం పట్ల బీసీ సాధికారిత సంఘం హర్షం ప్రకటించుచుండేనని నరేందర్ అన్నారు.ఏది ఏమైనప్పటికీ చట్టబద్ధంగా, శాస్త్రీయంగా, బీసీలకు 42 శాతం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని,ఎవరు



కోర్టుకు వెళ్ళినను,న్యాయపరమైన చిక్కులు రాకుండా ,ఎన్నికల ప్రక్రియ నిలుపుదల కాకుండా,రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా చర్యలను ముమ్మరం చేయాలని పొలాస నరేందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో పట్టణ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు తుపుకారి సత్యయ్య,ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్, బీసీ జిల్లా నేతలు ఉయ్యాల భూమయ్య,కుంభం రవీందర్, ఎట్టెం సాయికృష్ణ,చెను హెలపతి,ముద్రకోలా గణేష్,కైరీ పర్శారాములు,మాసినేని మారతేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కూతురుకు ఇల్లు గిఫ్ట్ డీడ్.. కొడుకు పై మెయింటినెన్స్ కేసు

మునుగోడు జులై 11 (నిజం న్యూస్): ఇల్లు ని కూతురు పేరు మీద గిఫ్ట్ డీడ్ చేసి తమను పట్టించుకోవడం లేదు తన ఇల్లు తనకి ఇప్పించాలని కొడుకు పై ఆర్డీఓ ఆర్డర్ తెచ్చుకున్న సంఘటన నల్గొండ జిల్లా మునుగోడు మండలం సింగారం గ్రామంలో వెలుగు చూసింది. బాధిత కుటుంబం శుక్రవారం గ్రామపంచాయతీ ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. బాధితుడు కోడి రాములు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సింగారం గ్రామానికి చెందిన కోడి చంద్రయ్య తన కూతురు చండూరుకు చెందిన బుషిపాకవ కోడి అలివేలుకు 2018లో తాము ఉమ్మడిగా నివాసం ఉంటున్న ఇంటిని గిఫ్ట్ డీడ్ చేయడం జరిగిందన్నారు ఇటీవల నా తండ్రిగారైన కోడి చంద్రయ్య ఇల్లు తనదేనని ఆర్డీఓ గారికి తప్పుడు ఫిర్యాదు ఇచ్చి ఇల్లు ఖాళీ చేయాలని ఆర్డర్ తీసుకున్నాడని ఆరోపించారు 28 సంవత్సరాలుగా ఉమ్మడిగా నివాసం ఉంటున్న ఇంటిని తన తండ్రి తనకు తెలియకుండా చెల్లెలుకు పెళ్లికి ముందే గిఫ్ట్ డీడ్ చేయడమే కాకుండా పోలీసుల ద్వారా ఇబ్బందుల గురి చేస్తున్నారని ఆవేదన




వ్యక్తం చేశారు. చిన్నపిల్లలు ఉన్నారని చెప్పిన వినకుండా పదేపదే పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఇల్లు ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఈ విషయంపై నల్గొండ సివిల్ కోర్టును ఆశ్రయించడంతోపాటు జిల్లా కలెక్టర్ అప్పీలు కు కూడా వెళ్ళామని వాస్తవాలు విచారించి తమకు న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు...

# కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ జన్మదిన వేడుకలు

### - మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వేములవాడ,జులై 11,(నిజం చెపుతాం)మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1540 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా రాపల్లి శ్రీధర్ అందించిన సహకారంతో కేక్ కట్ చేసి ట్రస్టు సభ్యులు సంజయ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ లక్ష్మీగణపతి కాంప్లెక్స్, రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదానంతో పాటు కేకు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా రాపెల్లి శ్రీధర్ లావణ్య దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహాలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని, ఒక్క పూటైనా పేదల అన్నదానానికి సహకారం అందించాలను కునే




దాతలు ట్రస్టు సభ్యులను గాని 92469 39388 నంబరుకు గాని సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.అన్నదాన కార్యక్ర మంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, వొడ్యాల వేణు,మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్, సగ్గు రాహుల్, రాపల్లి శ్రీధర్, నామాల శేఖర్, చిలివేరి బాబు, వెంకన్న, వాసం మల్లేష్ యాదవ్, జవ్వాజి రాజశేఖర్, కటకం శ్రీనివాస్ మెరుగు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాల కరపత్రాల పంపిణీ

యాదగిరిగుట్ట,జూలై11(నిజంచెపుతాం) ప్రజా శ్రేయస్సు కోసం అనునిత్యం ఆలోచించే ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను శుక్రవారం బీజేపీ యాదగిరిగుట్ట మండల అధ్యక్షురాలు గుంటిపల్లి మహేశ్వరి సత్యనారాయణ, శక్తి కేంద్రాల ఇంచార్జి ఏలూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో చొల్లేరు ఎంపీటీసీ పరిధిలోని మహబూబ్ పేట,మర్రిగూడెం గ్రామాల్లో మోడీ 11 సంవత్సరాల అభివృధి పథకాలు డోర్ టు డోర్ కరపత్రాలు పంపిణీ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట కౌన్సిల్ మెంబర్ రచ్చ.శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిధులతో గ్రామాలలో సీసీ రోడ్లు, స్ట్రీట్ లైట్లు, స్మశాన వాటికలు, ఉచిత రేషన్ బియ్యం, ఉజ్వల పథకం కింద పేదలకు ఉచిత గ్యాస్ కనెక్షన్,లు ఉపాధి హామీ పనులు ఇలా గ్రామాలలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 6 గ్యారెంటీలు అమలు చేయకుండా 420 హామీలు ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఈ




కార్యక్రమంలో రాష్ట కార్యవర్గ సభ్యుడు గుంటిపల్లి సత్యనారాయణ,జిల్లా కౌన్సిల్ మెంబర్ గంధమల్ల మహేష్,దేవరకొండ నారాయణ, చింతలసునీత, దొమ్మాట రాజు,శ్యామ్,స్వామి, కొక్కలకొండ రాజు, వెంకటేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గృహహింస నిరోధక చట్టం,పోక్సో యాక్ట్, చట్టాల గురించి అవగాహన సదస్సు






### - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి వి.రజని

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 11 (నిజం చెపుతాం)శుక్రవారం వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి రజని మాట్లాడుతూ. గృహహింస నిరోధక చట్టం, పోక్సో యాక్ట్, పోష్ యాక్ట్ ల గురించి వివరిస్తూ మైనర్లు ఇచ్చిన అంగీకారాలు చట్టపరంగా చెల్లవు కాబట్టి మైనర్లు చేసుకున్న వివాహాలు చెల్లెవు అని తెలియజేశారు. మైనర్ల అంగీకారంతోనే లైంగిక సంబంధం కలిగి ఉన్న అది చట్టపరంగా అత్యాచారం అవుతుంది అని తెలియజేశారు. అదేవిధంగా పనిచేసే ప్రదేశాలలో మహిళలకు లైంగిక వేధింపుల నుండి రక్షించేందుకు ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ పరిధిలోకి రాని మహిళలు ఎవరైనా లైంగిక వేధింపులకు గురి అయితే లోకల్ కంప్లైంట్ కమిటీలో ఫిర్యాదు చేయవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో ప్యానల్ లాయర్ కృష్ణయ్య, కళాశాల ప్రధానోపాధ్యాయులు ఇందిరా ఝాన్సీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్తడి పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ,జులై 11,(నిజం చెపుతాం)వేములవాడ పట్టణం లో శుక్రవారం రోజున తూర్పువాడ మున్నూరుకాపు కులస్తులు ముత్తడి పోచమ్మ అమ్మవారికి బోనాలు తీస్తున్న సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండి రైతుల జీవితాల్లో వెలుగులు నిండాలని అమ్మవారిని వేడుకున్నారు. వెంట మున్నూరు కాపు సంఘం నాయకులు కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, తోట రాజు, కొండ శేఖర్, బొద్దిల మహేష్, కూరగాయల ఆగయ్య, మార్కెట్



కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్ ఖమ్మం గణేష్, మాజీ కౌన్సిలర్ తూము మధు తదితరులు ఉన్నారు.

# జనాభా పెరుగుదల నియంత్రణతోనే సమాజ అభివృద్ధి సాధ్యం





### - అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 11 (నిజం చెపుతాం)జులై 11 ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి నిర్వహించిన ర్యాలీకి అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. చిన్న కుటుంబం, చింతలేని కుటుంబం, కాన్పుల మధ్య ఎడం, తల్లి బిడ్డల ఆరోగ్యం, కుటుంబ నియంత్రణ పాటించండి, ఆరోగ్యంగా జీవించండి, కుటుంబ సంక్షేమం, దేశ సౌభాగ్యం అని ర్యాలీలో నినాదాలు ఇచ్చారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నానాటికి పెరుగుతున్న జనాభా, తద్వారా తలెత్తే సమస్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కాన్పుకు కాన్పుకు మధ్య ఎడమ ఉండాలని తెలియజేశారు. జనాభా పెరుగుదల నియంత్రణతోనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. బాధ్యత గల ప్రతి ఒక్కరూ కుటుంబ నియంత్రణ పాటించాలన్నారు. బాల్య వివాహాల వల్ల ఆరోగ్య సమస్యలతోపాటు, రక్తహీనత, గర్భస్రావం సంభవించే ప్రమాదం ఉందని అన్నారు. ప్రతి కుటుంబం ఒక్కరు లేదా ఇద్దరు సంతానంతో ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. డిఎంహెచ్ వో శ్రీనివాసులు మాట్లాడుతూ చిన్న కుటుంబం వల్ల కలిగే ప్రయోజనాలు, తల్లి బిడ్డ ఆరోగ్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓ బండారి శ్రీనివాసులు, వైద్యాధికారులు, నర్సింగ్ విద్యార్థులు, పలువురు ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 11 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లాలో భారీ వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు . వర్షాల సమయంలో ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే స్పందించేందుకు జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రమాదకర పరిస్థితి ఏర్పడితే వెంటనే జిల్లా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 08545-233525, 08545-220351 నువ్వ సంప్రదించవచ్చు అని తెలిపారు.ప్రజలు వానకు సంబంధించి ఎలాంటి అపాయకర పరిస్థితులు, నీటి ముంపు ప్రాంతాలు ఇతర సమస్యలు పై వెంటనే కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వాలని కలెక్టర్



సూచించారు. జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉన్నదని, అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కుసుం కుమార్ ని కలిసిన ఎన్ ఎస్ యు ఐ నాయకులు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 11 (నిజం చెపుతాం) ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కుసుమ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా ఘన స్వాగతం పలికిన వనపర్తి జిల్లా ఎన్ ఎస్ యు ఐ నాయకులు బి శ్రీకాంత్ , గంధం కుమార సంగక్కర , అనిల్ కుమార్ , ఎంజీ నబీల్ , కె శివ , సూర్యవంశం శివ , నరేష్ యాదవ్ పాల్గొనడం జరిగింది .



# కార్వాన్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన అహ్మాద్ షఫివుల్లా...







గండిపేట్, జులై 11 (నిజం చెపుతాం): జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ లు బదిలీల లో భాగంగా కార్వాన్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా అహ్మద్ షఫీఉల్లా శుక్రవారం పదవీ బాధ్యతలను చేపట్టారు. కాగా ఇక్కడ డిప్యూటీ కమిషనర్ గా పనిచేసిన శశిరేఖ చందానగర్ సర్కిల్ కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిహెచ్ఎంసి కార్వాన్ సర్కిల్ పరిధిలో సమస్యలను పరిష్కరించేందుకు నేరుగా తమను స్థానిక ప్రజలు కలిస్తే ఆ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కాగా ఇక్కడ పనిచేసిన డిసి శశిరేఖను ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా నూతనంగా వచ్చిన డిప్యూటీ కమిషనర్ కు సిబ్బంది పలువురు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

# శక్తి పీఠం లో ఘనంగా గురు పూర్ణిమ ఉత్సవాలు.

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 11 ( నిజం చెపుతాం)జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్ లో గల శక్తిపీఠం శ్రీ సంత్ మఠ మూల మహాసంస్థానంలో గురువారం అత్యంత వైభవంగా గురుపూర్ణిమ ఉత్సవాలను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ముందుగా వ్యాస పూజను నిర్వహించారు.శక్తి పీఠం మార్గదర్శకులైన బ్రహ్మశ్రీ ఊట్కూర్ యజ్ఞనారాయణ పురోహిత్ కిశక్తి పీఠం వ్యవస్థాపకులు స్వామి శాంతానంద పురోహిత్ చేతుల మీదుగా పాదపూజ మరియు గురు వందన కార్యక్రమం నిర్వహించారు. పదనంతరం శక్తిపీఠం వ్యవస్థాపకులు స్వామి శాంతానంద పురోహిత్ ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమంలో గురువు యొక్క వైభవము మరియు ప్రతి మనిషికి గురువు యొక్క మార్గదర్శకము ఎంత అవసరమో భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. ధనాన్ని ప్రసాదించిన గురువుని దైవంగా భావిస్తూ, విద్యాబుద్ధులు ప్రసాదించి జీవితాన్ని తీర్చిదిద్దిన గురువుకు వందనం చేయాలని గుర్తు చేసేది గురుపౌర్ణమి అని అన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి పీఠం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.





# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూలై 11 (నిజం చెపుతాం) కొంపల్లి ఎస్ ఎం ఆర్ గార్డెన్స్ లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగ్గి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఎమ్.ఎల్. సి బస్వరాజు సారయ్య, బడంగ్ పేట్ మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, కో – ఆర్డినేటర్స్ మిథున్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మలిపెద్ది సుధీర్ రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్, నియోజకవర్గ ఇంచార్జులు వజ్రేష్ యాదవ్, బండి రమేష్ ,కోలన్ హనుమంత్ రెడ్డి,మాజీ టీపీసీసి ప్రధానకార్యదర్శి నర్సారెడ్డి బూపతి రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 11 ( నిజం చెపుతాం) నారాయణపేట జిల్లాలో మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తామని ఇందిరా మహిళా శక్తి (ఐ ఎం ఎస్ ) బజార్ శిల్పారము (హైదరాబాద్) ప్రత్యేక అధికారిని సౌజన్య తెలిపారు. గురువారం సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో ఏర్పాటు చేసిన నారాయణపేట జిల్లా మహిళా సమైక్య ప్రత్యేక సమావేశానికి ఆమె తన బృందంతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత మహిళలకు వారు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించే నిమిత్తం మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. నారాయణ పేట జిల్లాలో మహిళల చేత తయారు చేసిన వెదురు ఉత్పత్తులు, ఎర్రకోట బంకమట్టితో ఆభరణాలు, చిక్కిల్లు ,లడ్డులు ,స్వీట్స్, నారాయణపేట కాటన్ చీరలు ,దోతులు,చట్నీలు ,నూనెలు పల్లి, నువ్వులు, కొబ్బెర, సబ్బులు, అగర్ బత్తీలు, షాంపులు, కలంకారి వస్త్రాలు, తాటి ఆకుల వస్తువు తయారీ, జుట్టు బ్యాగ్స్,



కారంపొడి, జొన్న రొట్టెలు మొదలగు మహిళా ఉత్పత్తులు అమ్ముకోవడానికి ఇందిరా మహిళా శక్తి బజార్ శిల్పారామం హైదరాబాద్ నగరంలో మార్కెటింగ్ కల్పిస్తామని మహిళలకు భరోసా కల్పించారు. ఐఎంఎస్ బజారుకు ఒకసారి వచ్చి సందర్శించాలని మహిళలకు ఆమె సూచించారు. ఆమె సూచన మేరకు మహిళలు తప్పకుండా సందర్శిస్తామని తెలిపారు. ఆ శిక్షణా కేంద్రంలో మహిళా ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహించగా వాటిని చూసిన బృంద సభ్యులు అన్ని ఉత్పత్తులు బాగున్నాయని వీటికి శిల్పారామంలో స్టాల్ ఏర్పాటు చేస్తామని, మీరంతా అక్కడికి వచ్చి మీ ఉత్పత్తులు అమ్ముకోవచ్చని చెప్పడంతో మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ మొగులప్ప, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు,కార్యదర్శి, కోశాధికారి, డిపిఎంలు, సీసీ లు జిల్లా సమైక్య అకౌంటెంట్, మహిళా ఎంటర్ ప్రినర్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్

జూలై 12 నిజం చెపుతాం న్యూస్ వైరా వైరా నియోజకవర్గ పరిధిలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలో ముసలిమడుగు గ్రామంలో 40 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేసిన గౌరవ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ వారితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పేదవాడికి ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇచ్చి నివాసం లేని ఏ ఒక్కరు ఈ రాష్ట్రంలో ఉండకూడదని వారందరికీ నివాస గృహాలను ఇవ్వాలని ఉద్దేశంతో ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్కరికి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు నిర్మిస్తామని ఏదైతే హామీ ఇచ్చారో దాన్ని అమలు చేయడం కోసం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ మన వైరా నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ముసలమడుగు గ్రామంలో 40 మంది లబ్ధిదారులకు ఈరోజు పట్టాల పంపిణీ చేయడం జరిగింది అంటే కాంగ్రెస్ పార్టీ ఎంత నిబద్ధతతో పనిచేస్తుందో ప్రజలు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియజేసినారుఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ,బొర్రా రాజశేఖర్,వైరా కొణిజర్ల, ఏన్కూరు,జూలురుపాడు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి,వడ్డే నారాయణ, స్వర్ణ నరేంద్ర, మంగీలాల్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు,దొడ్డ పుల్లయ్య, నూతి బాబు,మల్లు రామకృష్ణ, గణేష్,పెద్దప్రోలులక్ష్మయ్య , పమ్మి అశోక్, పాలేటి నరసింహారావు,శీలం చంద్రశేఖర్ రెడ్డి, నర్వనేని అశోక్,బిడికె రత్నం,శ్రీరామనేని తిరుపతిరావు,నర్వనేని గోపాలరావు,యన్నం వెంకట కోటిరెడ్డి,మట్టూరి వెంకటేశ్వరరావు,మట్టూరి నాగేశ్వరరావు,నాగనబోయన క్రిష్ణ,తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఆహ్వానం

తలమడుగు జులై 11( నిజం చెపుతాం ప్రతినిధి ): బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను నేరడీగొండ లోని స్వగృహం లో మర్యాద పూర్వకంగా కలిశారు జిల్లా మాల సంక్షేమ సంఘం నాయకులు తలమడుగు మండల కేంద్రం లో ఈ నెల 13 వ తేదీన నూతన అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరిస్తున్న సందర్బంగా విచ్చేయ్యాలని ఎమ్మెల్యే ను వారు ఆహ్వానించారు ఎమ్మెల్యే ను కలసిన వారిలో జిల్లా మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు కొప్పుల రమేష్ అసోసియేషన్ అధ్యక్షులు పాశం రఘువేంద్ర అశోక్ సార్ జాయింట్ సెక్రెటరీ ముల్కల రాజేశ్వర్



# కార్లలో కాదు కాలినడకన రండి !!

జన్నారం,జులై 11,(నిజం చెపుతాం న్యూస్) ప్రభుత్వాలు మారినా,పల్లెల్లో పరిస్థితులు మారడం లేదనే దానికి నిదర్శనం ఈ చిత్రం.మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కామన్ పల్లి గ్రామంలోని ఎస్టీ కాలనీ వెళ్లే రహదారి మరీ అధ్వానంగా తయారయ్యింది.సరైన రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు,ప్రజాప్రతినిధులు కార్లలో వస్తే సమస్యలు ఏం తెలుస్తాయని,కాలినడకన రావాలంటూ మండిపడుతున్నారు.అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా స్పందన లేకుండా పోయింది.రోడ్ల మరమ్మత్తు,కొత్త రోడ్ల ఏర్పాటు కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ప్రలాటిస్తున్న వాస్తవంగా మాత్రం గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యపై దృష్టిసారించి రోడ్లు బాగుచెయ్యాలని స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.



# పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

జన్నారం,జులై 11,(నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని అక్కపెల్లిగూడ, పొనకల్ లోని ప్రైమరీ స్కూల్ లోని విద్యార్థులకు పీసీఆర్ ( పూర్ణచంద్రావు )ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముదుగు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అక్క పెల్లి గూడ ప్రైమరీ స్కూల్ లో 25మంది విద్యార్థులకు, పొనకల్ ప్రైమరి స్కూల్ లో 12 మంది విద్యార్థుల కు ఫౌండేషన్ ద్వారా బ్యాగులు పంపిణీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాగుల శంకర్, ప్రశాంత్,మూల భాస్కర్ గౌడ్, గంగన్న యాదవ్,దుర్గం తిరుపతి, స్కూల్ హెడ్ మాస్టర్లు జాజల శ్రీనివాస్, రాజేశం, టీచర్ శ్రీకాంత్ తదితరులు లు పాల్గొన్నారు.







# నేడు ఖానాపూర్ పట్టణంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగపరుచుకోవాలి !

### - సాయిని ప్రసాద్ నేత - %హాజు% చైర్మన్ %ఎచీవీఎూ% రాష్ట్ర అధ్యక్షులు

జన్నారం,జులై 11,(నిజం చెపుతాం న్యూస్) ఖానాపూర్ పట్టణంలో మనందరి అభిమాన నాయకులు, ఖానాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి భూక్య జాన్సన్ నాయక్ స్థానికయువత ఉన్నతస్థాయి అభ్యున్నతిని కోరుకుని గొప్ప సంకల్పంతో ఏర్పాటు చేసిన మహా మెగా జాబ్ మేళాను జన్నారం మండల నిరుద్యోగ యువత సద్వినియోగ పరుచుకోవాలని సాయిని ప్రసాద్ నేత పిలుపునిచ్చారు.నిరుద్యోగ యువతగా ఉద్యోగాల్లో స్థిరపడాలని అప్పుడే మన సమాజ, మన ప్రాంతా అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.వ్యక్తిగత ప్రావీణ్యత నైపుణ్యత ద్వారా మాత్రమే ఉద్యోగ జీవితం సాధ్యపడుతుందని గుర్తుచేశారు. స్థానిక యువత ఇలాంటి జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాల్లో స్థిరపడినప్పుడే తమ తల్లిదండ్రులు ఎంతో గొప్పగా ఆనందిస్తారని గుర్తుచేశారు. నిత్యం ప్రజల్లోఉంటూ ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న జాన్సన్ నాయక్ చేస్తున్న ప్రయత్నం ఎంతో అభినందనీయమని, స్ఫూర్తిదాయకమని వారి ప్రయత్నాన్ని కొనియాడారు. వేలాదిగా జన్నారం యువత ఖానాపూర్ నియోజక వర్గానికి చెందిన నిరుద్యోగ సమాజం ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మహా కార్యక్రమం విజయవంతం చేయడానికి తమ %హాజు% సంస్థ, %ఎచీవీఎూ% విద్యార్థి విభాగం సంపూర్ణ కృషి చేయాలని ప్రసాద్ నేత వారి సభ్యులకు విజ్ఞప్తి చేశారు.



# పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారించాలని ధర్నా...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూలై,11: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కాకినాడలో గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద యూనియన్ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు అధ్యక్షతన నిరసన ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈసందర్భంగా మాట్లాడుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కాకినాడ కలెక్టరేట్ వద్ద మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహిస్తున్నామని, ఆప్కాస్ కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలని,రిటైర్మెంట్ అయిన ఆప్కాస్ కార్మికులందరికీ పెన్షన్ సౌకర్యం, గ్రాడ్యుటి వర్తింపచేయాలని, రిటైర్మెంట్ అయినా లేదా మృతి చెందిన వారి స్థానంలోవారి కుటుంబీకులకు ఉద్యోగాలు అవకాశాలు కల్పించాలని పిలుపునిచ్చారు. పారిశుద్ధ్య పనులు చేయుటకు డిప్టేషన్ పేరుతో వేసిన పోస్టులలో ఎవరూ పారిశుధ్య పనులు చేయడం లేదని, ఆఫీస్ కార్యాలయంలో మాత్రమే పని చేస్తున్నారని, వారి స్థానంలో పారిశుధ్య కార్మికుల రాకపోవడంతో పని కుంటుపడుతుందని, ఆ పని ఒత్తిడి భారం ఇతర కార్మికుల మీద పడుతుందని, డిప్టేషన్ రద్దు చేసి అదనపు సిబ్బంది నియమించి మెరుగైన పారిశుధ్యం కొరకు అధికారులు చొరవ చూపాలని ఆయన అన్నారు. సామర్లకోటలో డ్రైవింగ్ లైసెన్స్ లేని పిహెచ్సి కార్మికులతో డ్రైవర్ పనులు చేస్తున్నారని, ప్రమాదాలు సంభవిస్తే బాధ్యత ఎవరు వహిస్తారని, డ్రైవర్ల పోస్టులు లైసెన్సులు ఉన్న వారికే పదోన్నతుల కల్పించి పోస్టులు భర్తీ చేయాలని ఆయన అన్నారు. పర్మినెంట్ కార్మికులకు డిఏలు, ఎంకౌస్మెంట్ సరెండర్ లీవులు, గ్రాడ్యుటి, సర్వీస్ స్కేల్, పి.ఆర్ సి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన అన్నారు. కార్మికుల రక్త మాంసాలతో కూడిన శ్రమను దోచుపెట్టే విధంగా 10 పని గంటలు పెంచే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని,8 గంటల పని దినాలను కొనసాగించాలని, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో టాయిలెట్ కార్మికులకు 4 నాలుగు వేల రూపాయలు జీతం మాత్రమే ఇస్తున్నారని వారి జీతాలు పెంచాలని, పారిశుద్ధ్య కార్మికులు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని, పారిశుద్ధ్య కార్మికుల శ్రమను ప్రభుత్వం గుర్తించి ఆప్కాస్ కార్మికులందర్నీ పేర్మినెంట్ చేయాలని, కాకినాడ స్పెషల్ శానిటేషన్ కార్మికులకు, టాయిలెట్ కార్మికులకు, పార్కు కూలీలకు, స్కూల్స్ స్వీపర్లకు, వాచ్మెన్లకు 21 వేలు కనీస వేతనాలు అమలు చేయాలని, పర్మినెంట్ కార్మికులకు ప్రభుత్వం వర్తింపజేసే అన్ని రాయితీలు వర్తింప చేయాలని, ప్రభుత్వం మంజూరు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని ప్రసాదన్నారు ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఈశ్వరరావు, బంగారు రాజేష్, నిమ్మకాయల ఈశ్వరరావు,బండి అప్పన్న, విక్కీ, మణికంఠ,సామర్లకోట యూనియన్ ప్రధాన కార్యదర్శి కసింకోట కిషోర్ అధ్యక్షులు బొత్స శ్రీనివాస్, కృష్ణ, బంగారు హరికృష్ణ తదితర మహిళలు పాల్గొన్నారు.

# జాస్తి (ఎ.పి.యస్.) ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుక్స్ పంపిణీ



తూర్పుగోదావరి జిల్లా (కడియం)జూలై 11...నిజం చెపుతాం న్యూస్..కడియం మండలంలోని మురమండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 260 మంది విద్యార్థినీవిద్యార్థులకు జాస్తి (ఎం.పి.యస్.) ఎడ్యుకేషనల్ ట్రస్ట్ మురమండ వారి ఆధ్వర్యంలో జాస్తి సాయి శ్రీనివాస్, మేకా సత్యనారాయణ, హిమశ్రీ నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.ఈసందర్భంగా హెడ్ మాస్టర్ బొండాడ సుధ విద్యా కమిటీ చైర్మన్ కాటే జ్యోతిబాబు, ఉప సర్పంచ్ యర్రంశెట్టి వీరబాబు తదితరులు మాట్లాడుతూ జాస్తి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో వారితో కలిసి నోట్ బుక్స్ విద్యార్థులకు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గతంలో ఈ హై స్కూల్ లో విద్యనభ్యసించిన ట్రస్ట్ వారు తాము చదువుకన్న స్కూల్ అభివృద్ధికి కొంతకాలంగా చేస్తున్న కృషి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.ట్రస్ట్ చైర్మన్ జాస్తి సాయి శ్రీనివాస్, సభ్యులు మేకా సత్యనారాయణ, హిమశ్రీ లతో కలిసి మాట్లాడుతూ మేము చదువుకున్న స్కూలు అభివృద్ధికి మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు.ఈకార్యక్రమంలో విద్యా కమిటీ సభ్యులు షేక్ మీరాబాయి, వి.లక్ష్మి, సి.హెచ్.నాగసుందరి, కె.వీరరాణి, ఎ.అపర్ణ, ఎ.దేవి, పి. సురేష్, ఎస్.సుబ్రహ్మణ్యం, జి.బులిరాజు, వి.బుజ్జి,డి.రమాదేవి, కె.చంద్రావతి, పి.దుర్గా మహాలక్ష్మి, డి.వెంకటలక్ష్మి, బి.సీతామహాలక్ష్మి, డి.సుగుణ, ఎ.పల్లాదేవి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# హైదరాబాద్ గేట్ క్లబ్ అధ్యాపక బృందంతో ఒప్పందం గుర్తుకున్న కైట్ విద్యా సంస్థ...

కినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జూలై 11:-కైట్ ఇంజనీరింగ్ కళాశాల నిర్వహిస్తున్న గేట్ ఎక్స్క్లూజివ్ కోచింగ్ నిమిత్తం పేరొందిన సంస్థ అయిన గేట్ క్లబ్, హైదరాబాద్ డాక్టర్ దశరథ్, ఎం ఓ యు వారి 17 మంది 15-25 సం. రాల అధ్యాపక బృందంతో నైట్ విద్యాసంస్థల చైర్మన్ ఒప్పందం గురించి కొన్నారు. గేట్ పీజీసెట్ ర్యాంకులు సాధించడంలో తోడ్పడుతుందనీ. ఈ సంవత్సరం కోచింగ్ ద్వారా 2025 పీజీసెట్ లో 60 వ ర్యాంక్ సాధించారని కైట్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ డాక్టర్ రేవతి, రామకృష్ణ తెలిపారు. చైర్మన్ విశ్వం గేట్ లో కూడా మంచి ర్యాంక్స్ సాధించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆర్ఎంసిలో లైంగిక వేధింపుల కలకలం...

**- నలుగురు ఉద్యోగులు సస్పెండ్**
**- మహిళల రక్షణకు శక్తి యాప్ వినియోగించుకోవాలి**

కాకినాడజిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూలై 11: రంగరాయ వైద్య కళాశాల పారామెడికల్ విద్యార్థినులపై లైంగిక వేధింపుల సంఘటనలో నిందితులు లాబ్ అటెండెంట్, లాబ్ టెక్నీషియన్లను విధుల నుండి సస్పెండ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేసామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జి బిందుమాధవ్ సంయుక్తంగా విలేకరులతో సమావేశం నిర్వహించి రంగరాయ వైద్య కళాశాలలో పారామెడికల్ విద్యార్థినుల నుండి లైంగిక వేదింపులు అంశంపై అందిన ఫిర్యాదుపై తీసుకున్న చర్యలు, అటువంటి సంఘటనలు విద్యాసంస్థలు, మహిళలు పనిచేసే ప్రదేశాలలో పునరావృతం కాకుండా చేపట్టిన చర్యలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ ఈ నెల 9న రంగరాయ వైద్య కళాశాలలో బిఎస్సీ-మెడికల్ లాబొరేటరీ టెక్నాలజీ కోర్సు చదువుతున్న 60 మంది విద్యార్థులు కళాశాలలో లాబ్ అసిస్టెంట్గా పనిచేస్తున్న వి కళ్యాణ చక్రవర్తి తమ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, లైంగిక వేదింపులకు పాల్పడుతున్నాడని ఈ మెయిల్ ద్వారా ఆర్ఎంసి కళాశాల ప్రిన్సిపాల్కు ఫిర్యాదు చేసారన్నారు. దీనిపై ప్రిన్సిపాల్ వెంటనే స్పందించి ఈ ఫిర్యాదును లైంగిక వేధింపుల నిరోధానికి కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్నల్ కంప్లయింట్స్ కమిటీ విచారణకు అప్పగించారని, ఈ కమిటీ 9, 10 తేదీలలో బిఎస్సీ-ఎంఎల్టీ కోర్స్ చదువుతున్న 60 మంది విద్యార్థులు, నిందిత ఉద్యోగులను విచారించి, అందరి వాంగ్మూలాలు, రుజువులను నమోదు చేసిందన్నారు. విచారణ సందర్భంగా 55మంది విద్యార్థినులు, నిందితుడు కళ్యాణ చక్రవర్తితో పాటు, మరో ముగ్గురు లాబ్ టెక్నీషియన్లు ఎస్ గోపాలకృష్ణ, బి జిమ్మి రాజు, జివిఎస్ ప్రసాదరావులు కూడా తమపై లైంగిక వేధింపులకు, అనుచిత ప్రవర్తనకు పాల్పడ్డారని తెలిపారన్నారు. కమిటీ విచారణలో ఫిర్యాదులోని ఆరోపణలు నిజమని 55 మంది విద్యార్థినులు తెలియజేసారని, రుజువుల పరిశీలనలో కూడా లైంగిక వేదింపులు, అశ్లీల మెస్సేజులు, అనుచిత ప్రవర్తన జరిగినట్లు నిర్ధారణ అయిందని తెలిపారు. కమిటీ నివేదిక ఆధారంగా నలుగురు నిందిత ఉద్యోగులను రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ సస్పెండ్ చేసి, వారిపై స్థానిక వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయగా, శుక్రవారం మద్యాహ్నం వారందరినీ అరెస్ట్ చేసామని వీరిపై చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు. ఈ సంఘటనలో తమపై జరుగుతున్న లైంగిక వేదింపులపై ధైర్యం ముందుకు వచ్చి ఫిర్యాదు చేసిన విద్యార్థినులను, ఫిర్యాదుపై తక్షణ విచారణ నిర్వహించి వారిలో వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని నింపిన ఆర్ఎంసి ప్రిన్సిపాల్, ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీలను జిల్లా కలెక్టర్ అభినందించారు. జిల్లా ఎస్పీ బిందుమాధవ్ మాట్లాడుతూ ఆర్ఎంసీ సంఘటనలో పోలీస్ స్టేషన్లలో శుక్రవారం ఫిర్యాదు




నమోదు కాగా, నేరారోపితులు నలుగురిని మద్యాహ్నం రెండున్నర లోపు అరెస్ట్ చేసి, సంబంధిత సెక్షన్ల ప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాలికలు, మహిళల రక్షణకు చేపట్టిన చర్యల్లో భాగంగా పోలీస్ శాఖ శక్తి యాప్ ను అందుబాటులోకి తెచ్చిందని, విద్యార్థినులు, వర్కింగ్ ఉమెన్ తమ పట్ల జరిగే అకృత్యాల నుండి రక్షణ పొందేందుకు ఈ యాప్ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే శక్తి యాప్ గురించి బాలికలు, మహిళలందరికి తెలియజేసి అవసర సమయాల్లో వినియోగించుకునేలా చైతన్య పరచాలని కోరారు. ఈ సమావేశంలో రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ విష్ణువర్ధన్, జిజిహెచ్ ఇన్చార్జి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ పి శ్రీనివాసన్, ఆర్ఎంసి పారామెడికల్ కోర్సుల కో-ఆర్డినేటర్ డాక్టర్ కె సతీష్ పాల్గొన్నారు.

# ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, అండర్- 19 హాకీ టోర్నమెంట్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

కాకినాడ, జూలై 11 (నిజం ప్రతినిధి):ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, అండర్- 19 హాకీ టోర్నమెంట్ పోటీల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.కాకినాడ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో ఆగస్టు నెలలో జరగనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, అండర్-19 హాకీ టోర్నమెంట్ పోటీలకు చేయాల్సిన ఏర్పాట్లపై శుక్రవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా రెవిన్యూ, మున్సిపల్ కార్పొరేషన్, రోడ్లు భవనాలు, పౌరసరఫరాల, ట్రాన్స్ పోర్ట్, ట్రాఫిక్ పోలీసులు ఇతర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఆస్ట్రోటర్ఫ్ హాకీ ఫీల్డ్ లో చేయాల్సిన ఏర్పాట్లు, మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్యం, వసతి, భోజన సదుపాయాలకు సంబంధించి అనువైన



ప్రదేశాలను పరిశీలించారు. క్వాష్ కోర్టు, వ్యైట్ లిఫ్టింగ్, డీఎస్ఏ భవనాలను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..ఆగస్టు ఒకటి నుంచి 12వ తేదీ వరకు జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్షిప్ పోటీలు, ఆగస్టు 3 నుంచి 20వ తేదీ వరకు ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ జిల్లా క్రీడా మైదానం వేదికగా జరగనున్నాయన్నారు. ఈ రెండు కార్యక్రమాల నిర్వహణ జిల్లా అధికార యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మెరుగైన వసతులు కల్పించాలన్నారు. ఇందుకు అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, కాకినాడ నగర పాలక సంస్థ ఎడీసీ కేపీ.సుధాకర్, పౌరసరఫరాల సంస్థ డీఎం ఎం.దేవులా నాయక్, సమాచార శాఖ డీడీ డీ.నాగార్జున, ఎంహెచ్ఓ డా.పృధ్వీభరణ్, సెట్రాజ్ సీఈవో మల్లికార్జునరావు, హాకీ ఆంధ్రప్రదేశ్ కాకినాడ జిల్లా జాయింట్ సెక్రెటరీ బి.రవిరాజు ఇతర 3

# ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ [ఏపీపీఎస్సీ] పరీక్షలకు భద్రత ఏర్పాట్లు

కాకినాడ, జూలై 11 (నిజం ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఈ నెల 15 నుండి 23 వరకు (19 వ తేదీ మినహా ). నిర్వహించనున్న లెక్చరర్ పోస్టులకు కంప్యూటర్ బేసిడ్ పరీక్షలకు కాకినాడ ఎస్.అచ్చుతాపురం ఐయాన్ డిజిటల్ జోన్, రాయుడు పాలెం లోని సాఫ్ట్ టెక్నాలజీస్ పరీక్షా కేంద్రాల్లో నిర్వహించే పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని డీఆర్వో జె. వెంకటరావు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో జిల్లాలో లెక్చరర్ పోస్టులకు కంప్యూటర్ బేసిడ్ పరీక్షలు ఈనెల 15 వ తేదీ నుండి 23వ తేదీ వరకు (19 వ తేదీ మినహా ) ప్రతిరోజు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నిమిషాల నుంచి 5:00 గంటల వరకు రెండు సెషన్లలో నిర్వహించడం జరుగుతుందని డీఆర్వో



వెంకటరావు తెలిపారు. ఈ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ పరీక్షలను నిర్వహణను పరిశీలించేందుకు టాస్క్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించేందుకు సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. ఈ పరీక్షలకు అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ టీంను ఏర్పాటు చేయాలని డిఎం అండ్ హెచ్ఓ ను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులతో పాటు ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించడం జరగదని ఆయన స్పష్టం చేశారు. పరీక్షలు నిర్వహించే రోజున పరీక్ష కేంద్రాలకు స్పెషల్ బస్సులు ఏర్పాటు చేయాలని ఏపీఎస్ఆర్టీసీ అధికారులను ఆయన ఆదేశించారు.

# తలనొప్పిగా మారిన పశువుల సంచారం

**- పరిష్కరించని అధికారులు**
**- అవస్థలు పడుతున్న ప్రజలు**

మచిలీపట్నం, జూలై 11,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరోఎన్నిసార్లు చెప్పినా,పలుమార్లు పిర్యాదు చేసినా, వ్రాతపూర్వకంగా పిర్యాదు చేసినా పరిష్కారానికి నోచుకోని ఒక సామాజిక సమస్య బందరు ప్రజలను పట్టి పీడిస్తోంది.అదే నడిరోడ్డుపై పశువుల సంచారం.వినటానికి వింతగాను,హాస్యాస్పదంగా వుండవచ్చు కానీ బందరు ప్రజలకు ఇది పెద్ద సమస్యే.కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో కొన్ని సంవత్సరాలుగా పట్టణ ప్రజలకు ఇది పెద్ద తలనొప్పిగా మారిపోయింది.కార్పొరేషన్ అధికారులు మారిపోతున్నారు,జిల్లా అధికారులు మారిపోతున్నారు,చివరకు ప్రజాప్రతినిధులు సైతం మారిపోతున్నారు.కానీ మారిపోనిదల్లా పట్టణంలో పశువుల సంచారం మాత్రమే.ప్రజల సంచారం చాలా ఎక్కువగా ఉండే రోడ్లపై సైతం,ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వీటి సంచారం సాగుతోంది.నడి రోడ్లపై తిష్ట వేసి వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగించే విధంగా వుంటున్నాయి.అంతే కాకుండా ఒక్కొక్క సారి అనూహ్యంగా పాదాచారులపై దాదులేస్తున్నాయి.ఈ విధంగా జరిగిన సంఘటనలో ఎందరో గాయాల పాలై ఆసుపత్రులకు పరుగులు పెట్టిన





సంఘటనలు కో కొల్లలు.పశువులను రోడ్లపై వదిలేస్తున్న యజమానులు కొందరైతే, మరికొందరు రోడ్లపైనే వీటిని కట్టేసి వుంచుతున్న యజమానులు మరికొందరు.కొన్ని పశువులకు అయితే వాటి యజమానులు ఎవరో తెలియని పరిస్థితి నెలకొంది.చివరకు బందరు పట్టణ పరిస్థితి ఎలా మారిందంటే ఒక బందుల దొడ్డిగా కనపడుతోంది.వినటానికి ఇది హాస్యాస్పదంగా ఉన్నా కూడా వాస్తవానికి ఇది నిజం.ఇప్పుడిప్పుడే వర్షాలు కురుస్తున్నాయి.వర్షాకాలం వస్తె సహజంగానే పట్టణంలో పారిశుధ్యం గాడితప్పుతుంది.ఇటువంటి సమయంలో పశువుల సంచారం ఒక వైపు,అవి వేసే పేడ కుప్పలు మరోవైపు.చినుకు పడితే రొచ్చు,రొచ్చుగా రోడ్లు మారిపోతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో పేడ రొచ్చుతో పెద్ద తలనొప్పిగా ఉంటోందని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై పశువుల సంచారాన్ని అరికట్టాలని కార్పొరేషన్ అధికారులకు విన్న వించుకున్నా ఫలితం వుండటం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అటు పోలీస్ శాఖ కూడా కొన్నిసార్లు ప్రకటనలకే పరిమితమై పోతున్నారు.కొన్ని సార్లు హడావుడి చేసి మిన్నకుండి పోతున్నారని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.కార్పొరేషన్ అధికారులు అయితే నాకెందుకులే అని చేతులు దులిపేసు కుంటున్నారని మండి పడుతున్నారు.రోడ్లపై ప్రయానించాలంటే ఎక్కడ పశువులు మీద పడి కుమ్ముతాయేమోనని ప్రజలు. భయపడే పరిస్థితి నెలకొంది.కార్పొరేషన్ అధికారులు,పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేసి,ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.